ANDHRA PRADESH EDITION THURSDAY 4 MAY 2023 CHAITHANYA RATHAM



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏ పార్టీతోనైనా కలిసి పోటీ చేస్తాం. వైసీపీ ప్రభుత్వం పోవాలి. సేవ్ ఆంధ్రప్రదేశ్ ఇదే మా నినాదం. జగన్ పని అయిపోయింది. మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతిపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ప్రత్యేక హెూదా ఎక్కడ జగన్ రెడ్డి విభజన హామీలు ఎక్కడ సమాధానం చెప్పాలి.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## వైసీపీకి చరిత్రలో గుర్తుండిపోయే ఘోర ఓటమి

### చంద్రబాబు వెల్లడి

వైసీపీ ప్రభుత్వం పోవాలి.. సేవ్ ఆంధ్రప్రదేశ్.. ఇదే మా నినాదం


మంత్రులు, ఎంఎల్ఏల అవినీతిపై తిరుగుబాటు మొదలైంది

రాష్ట్రంలో రివర్స్ పాలన

రాష్ట్రం నుంచి పెట్టుబడులు ఎందుకు వెళ్లిపోయాయో చెప్పాలి

మీడియా సమావేశంలో వైసీపీ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని చంద్రబాబు పిలుపు

వచ్చే ఎన్నికల్లో చరిత్రగుర్తుండిపోయేలా ఘోర ఓటమిని జగన్ చవిచూడక తప్పదని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏపార్టీతోనైనా కలిసి పోటీ చేస్తాం. వైసీపీ ప్రభుత్వం పోవాలి సేవ్ ఆంధ్రప్రదేశ్ ఇదే మానినాదం అని పేర్కొన్నారు. జగన్ పని అయిపోయింది, మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతిపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని వెల్లడించారు. మంగళగిరి లోని టిడిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. వర్షాలతో పంట నష్టపోతే



కనీస మద్దతు ధర ప్రకటించలేని అసమర్ధ ప్రభుత్వం ఇది అని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్రంలో రివర్స్ పాలన సాగుతోందని జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టిపోయి పతనావస్థకు చేరుకున్నాయని ధ్వజమెత్తారు. నాడు సన్ రైజ్ స్టేట్ గా వెలుగొందిన ఆంధ్రప్రదేశ్ నేడు దివాళ తీసింది. రాష్ట్రంలో 1000 కి.మీ సువిశాల తీరప్రాంతం ఉంది. ఉన్న సహజవనరుల్ని వినియోగించుకుని విజన్ 2020 తో 2021 నాటికి ఆంధ్రప్రదేశ్ ని నెం. 1 చేయాలని ప్రణాళిక రూపొందించాం. నాడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో వరుసగా 4 ఏళ్లు మొదటి స్థానం సాధించాం. మౌళిక సదుపాయాల కల్పన, నీటినిర్వహణ, నదుల అనుసంధానంలో దేశంలో మొదటి స్థానంలో నిలిచాం. ప్రపంచ దేశాలన్నీ తిరిగి పెట్టుబడులు తెచ్చాం. ఐదేళ్ల III లో

## అధికారంలోకి రాగానే దళితులకు భూకేటాయింపులు

### నారా లోకేష్ హామీ

మరింత పటిష్ఠంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు

అభివృద్ధి కార్యక్రమాలకు ఎస్సీ కాలనీల నుంచే శ్రీకారం

జగన్ పాలనలో దళితులపై దమనకాండ

దళితుల్లో 62 ఉపకులాలకు న్యాయం

ఎస్సీ సామాజిక వర్గ ప్రతినిధులతో నారా లోకేష్ ముఖాముఖి

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులకు భూమి కొని కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం కోడుమూరు నియోజకవర్గం వెంకటగిరిలో ఎస్సీ సామాజికవర్గం ప్రతినిధులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు లోకేష్ సమాధానం చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మరింత పటిష్ఠంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేస్తామని లోకేష్ చెప్పారు. మంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ కాలనీల నుండే అభివృద్ధి కార్యక్రమాలు



ప్రారంభించాలి అని తాను నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. జగన్ దళిత ద్రోహి. జగన్ పాలనలో దళితులపై దమనకాండ జరుగుతుంది. దళితుల్ని చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. దళితుల్ని చంపి జగన్ డోర్ డెలివరీ చేయిస్తున్నాడు. దళితుల పైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టే దుర్మార్గపు పాలన జగన్ ది అని విమర్శించారు. జగన్ 27 దళిత సంక్షేమ IV లో

**కాపుల ద్రోహి జగన్.. కాపుల బాంధవుడు చంద్రబాబు: బోండా ఉమా** 9లో



## అన్నదాతలను ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలం

### పార్టీ ముఖ్యుల సమావేశంలో చంద్రబాబు

రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నా వారికి అండగా నిలవడంలో జగన్ రెడ్డి విఫలమయ్యారని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. పార్టీ ముఖ్యనేతలతో బుధవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ లో అకాలు వర్షాలు, పంట నష్టం, రైతులను ఆదుకోవడంపై చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కష్టాల్లో ఉన్న అన్నదాతలకు అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 4,5 తేదీలలో ముంపు ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటించి రైతులకు భరోసా ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ



రాష్ట్రంలో గత పది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో 4 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వర్షాలపై ముందస్తు సమాచారం, తగు ఏర్పాట్లు ప్రభుత్వం చేయకపోవడంతో రైతులు ఎక్కువగా నష్టపోయారు. ఏప్రిల్ 23 నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ముఖ్యమంత్రి గాని, మంత్రులు గాని వారిని కనీసం పరామర్శించిన దాఖలాలు లేవు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పంట నష్టం జరిగితే స్వయంగా సీఎంగా ఉన్న నేను, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులను పరామర్శించడంతో పాటు వారికి అన్ని విధాలుగా అండగా నిలవడం జరిగింది. ఇప్పుడు రైతులను వారి మానాన వారిని గాలికి వదిలేశారు. వారికి సకాలంలో తగుస్థాయిలో నష్ట పరిహారం ఇవ్వడం లేదు. ధాన్య సేకరణ చేసి సకాలంలో నగదు చెల్లించడం లేదు. 5 ఏళ్ల కిందట ప్రారంభోత్సవం జరిగిన భోగాపురం ఎయిర్ పోర్ట్ ను V లో

చైతన్యరథం

# కోడుమూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగిన యువగళం



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. 88వరోజు పాదయాత్ర కోడుమూరు శివారు నుంచి ప్రారంభం కాగా, కోడుమూరులో యువనేతకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. వివిధ వర్గాల ప్రజలు అడుగడుగునా యువనేతను కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. రోడ్డుకి ఇరువైపులా లోకేష్ ని కలిసేందుకు ప్రజలు బారులు తీరారు. తనని కలవడానికి వచ్చిన యువత, మహిళలు, వృద్ధులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి, పన్నులు విపరీతంగా



పెంచేశారు. చెత్త పన్ను కట్టాలని వేధిస్తున్నారు. కట్టకపోతే ఇంట్లో ఎదైనా సంక్షేమ కార్యక్రమం వస్తే అందులో కట్ చేసుకుంటున్నారని మహిళలు ఆవేదన చెందారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం, నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకుంటున్నామని



యువకులు లోకేష్ కు తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాకి పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. పాదయాత్ర దారిలో బుడగ జంగాలు, రాయలసీమ మాదిగ దండోరా నాయకులు, చేనేతలు, కోడుమూరు మండల రైతులు, ప్రజలు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు. రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరికీ అండగా నిలుస్తుందని చెప్పి ముందుకు సాగారు. అనుగొండ శివార్లలో భారీ వర్షంలో సైతం యువనేత



పాదయత్రను కొనసాగించారు. రేమండూరు వద్ద యువగళం పాదయాత్ర పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. పాణ్యం ఇన్ చార్జి గౌరు చరితారెడ్డి నేతృత్వంలో యువనేతకు అపూర్వస్వాగతం లభించింది. 88వరోజు లోకేష్ 15.9







కిలోమీటర్ల దూరం నడిచారు ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1135.6 కి.మీ పూర్తయింది.

పాదయాత్రలో యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:

నా ముగ్గురు కొడుకులు ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్నారు



-లక్ష్మీదేవి, క్రిస్టియన్ కాలనీ, కోడుమూరు

నాకు ముగ్గురు కొడుకులు ఉన్నారు. పెద్దబ్బాయి బీటెక్, రెండో అబ్బాయి డిగ్రీ మూడో అబ్బాయి పాలిటెక్నిట్ చదివారు. నాలుగేళ్లుగా ఖాళీ ఉంటున్నారు. రెండో అబ్బాయి గ్రూప్స్ కు ప్రిపేర్ అయి ఉన్నాడు. ఇప్పటికీ ఒక్క నోటిఫికేషన్ కూడా లేదు. కోచింగ్ లకే లక్షలు ఖర్చు అవుతోంది.

పత్తికాయలు పుచ్చాయి..ఉల్లిగడ్డలు మురిగిపోయాయి!

-గిడ్డయ్య, రైతు, వెంకటగిరి

ఐదేకరాల పొలంలో గతేడాది 3 ఎకరాల ఉల్లి, 2 ఎకరాల పత్తి నాటాను. రూ.3 లక్షలకు పైనే పెట్టుబడి అయింది. వర్షాల వల్ల పత్తికాయ పొచిపోయి, పుచ్చుపట్టింది. 3 ఎకరాలు గుడ్డిపత్తి వచ్చింది. 8 క్వింటాల పత్తిని రూ.1,500 చొప్పున కొన్నారు. ఉల్లి కోసే సమయానికి వర్షం వచ్చింది. బురద ఆరకపోవడంతో భూమిలోనే ఉల్లి గడ్డలు కుళ్లిపోయాయి. చేసిన కష్టానికి కూడా డబ్బులు మిగల్లేదు. నా భార్య ఎడమ చేయి ఆరేళ్ల క్రితం ఇరిగింది. ఇప్పటికీ చేతిలో రాడ్డు ఉంది. కానీ పెన్షన్ ఇవ్వడం లేదు.

చాలీచాలని జీతంతో పొరుగు రాష్ట్రంలో!

-సాయి కుమార్, బిటెక్ స్టూడెంట్, కోడుమూరు.

నేను బీటెక్ రెండేళ్ల క్రితం పూర్తి చేశాను. సాఫ్ట్వేర్ ఉద్యోగానికి హైదరాబాద్ లో కోచింగ్ పూర్తి చేశాను. కానీ ఏపీలో కాకుండా చెన్నై, బెంగళూరులోనే ఉద్యోగం చేయాలని కంపెనీ యాజమాన్యం చెప్పింది. రెండు నెలలుగా నెలకు రూ.25 వేలు తీసుకున్నా, వచ్చే రూ.25 వేలల్లో అద్దెలు, తిండికే నెలకు రూ.20 వేలు అయిపోతాయి. సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ రూ.5 వేలతో ఇంటికి రావాలంటే ఏదోలా ఉంది. ఉద్యోగాలు ఏపీలోనే ఉద్యోగం కల్పించేలా చేస్తే బాగుటుంది.





# అమరావతిలో జగజ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే అమరావతిలో జగజ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం కోడుమూరు వెల్దుర్తి రోడ్డులో రాయలసీమ మాదిగ దండోరా ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జనాభా ప్రాతిపదికన మాదిగలకు ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించాలి. ఎస్సీ నిరుద్యోగులకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటుచేసి ఉద్యోగాలు పొందేలా సహకరించాలి. ఎస్సీలకు నాణ్యమైన విద్య అందించేందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విధానాన్ని పునఃప్రారంభించాలి. ఎస్సీలకు గత ప్రభుత్వం అమలుచేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్దరించాలి. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆదోని డివిజన్ లో వేసవికాలంలో వలసలు ఎక్కువగా ఉన్నాయి. గండ్రేవుల, వేదావతి, గురు రాఘవేంద్ర ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో చేపట్టి వలసలను నివారించాలి. టిడిపి అధికారంలోకి వచ్చాక ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి. అమరావతి రాజధానిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహంతోపాటు బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. అధికారంలోకి వచ్చాక రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన



దళిత ద్రోహి జగన్ రెడ్డి. 27ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దుచేసి దళితులకు తీరని అన్యాయం చేశారు. అధికారంలోకి వచ్చాక వాటన్నింటినీ పునరుద్దరిస్తాం. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ లను రద్దుచేసిన వైసిపి ప్రభుత్వం పేద ఎస్సీలను విద్య, ఉద్యోగాలకు దూరం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక రాయలసీమలో ప్రాజెక్టులను పూర్తిచేసి వలసలను నివారిస్తాం. మాదిగల సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని లోకేష్ హామీ ఇచ్చారు.

## ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ బేడ,బుడగ జంగాలకూ వర్తింపు

### నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీలకు వర్తించే సంక్షేమ పథకాలన్నింటినీ బేడ,బుడగ జంగాలకు వర్తింపజేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం కోడుమూరు హంపయ్య సర్కిల్ లో బుడగ జంగాల ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. బేడ, బుడగ జంగాలను ఎస్సీలుగా పరిగణించే అంశంపై జెసి శర్మ కమిషన్ నివేదిక ఆమోదించి, కేంద్రానికి పంపేలా వత్తిడి తేవాలి. సంచార జాతిగా ఉన్న బేడ/బుడగ జంగాలు పేదరికంలో మగ్గుతున్నారు. మా జీవితాలకు ఉరితాడుగా పరిణమించిన 2008నాటి జిఓ 144ను రద్దుచేయాలి. బేడ/బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలుతీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. బేడ, బుడగ జంగాల సమస్యపై వైసిపి ప్రభుత్వం నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సామాజికవర్గానికి న్యాయం చేస్తాం. కేంద్రం అడిగిన క్లారిఫికేషన్లకు సమాధానమిచ్చి, సమస్య పరిష్కరిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## పట్టణాలలో మౌలిక సదుపాయాల కల్పన

### నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక పట్టణాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం కోడుమూరు మయూరి సెంటర్ లో స్థానిక ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. కర్నూలు, ఆదోని రోడ్డులో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండటంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ రోడ్డును విస్తరించాలి. రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటుచేయాలి. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలు ఏర్పాటుచేసి మురుగు సమస్యను నివారించాలి. పట్టణంలో విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసింది.స్థానిక సంస్థలకు చెందిన రూ.8,660 కోట్ల రూపాయల నిధులను దారిమళ్లించింది. మున్సిపాలిటీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు కూడా నిధుల్లేవు. కోడుమూరులో స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల విస్తరణ, డివైడర్లు ఏర్పాటుచేసి ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ కుళాయి ఏర్పాటుచేసి, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో సందర్భంగా బుధవారం కోడుమూరు నియోజకవర్గం వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో మంచినీటి సమస్య ఉంది. గ్రామంలో రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. ఇళ్ల ముందు సొంతగా రోడ్లు మరమ్మతు చేసుకుందామన్న గ్రావెల్ సమస్య తీవ్రంగా ఉంది. ఎస్సీ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. మా గ్రామ సమస్యల పరిష్కారానికి మీ వంతు సహకారం అందించండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి పంచాయితీల నిధులు దారిమళ్లించి గ్రామసీమలను నిర్వీర్యం చేశారు.
గ్రామ పంచాయితీల్లో బ్లీచింగ్ పౌడర్, పారిశుద్ధ్య కార్మికుల జీతాలకు కూడా నిధులులేవు. టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మించాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో సహా మౌలిక సదుపాయాలను కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## ఎమ్మిగనూరు లో మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు

### నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే ఎమ్మిగనూరులో 10వేలమందికి ఉపాధి కల్పించే మెగా టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం కోడుమూరు విజయభాస్కర్ రెడ్డి కాలనీలో చేనేత సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. చేనేత ముడిసరుకులకు జిఎస్ టి రద్దు చేయాలి. కర్నూలు జిల్లాలో సిరిసిల్లలో మాదిరిగా మెగా టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుచేయాలి. కోడుమూరులో తయారుచేసిన చేనేత చీరలకు మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో గద్వాల వ్యాపారులు వచ్చి తక్కువధరకు కొనుగోలు చేయడంతో కార్మికులు నష్టపోతున్నారు. కోడుమూరు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. కంప్యూటర్ జకాటీలు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేకుండా ఇబ్బంది పడుతున్నాం. వాటిని రాయితీపై అందించాలి. గత ప్రభుత్వం పట్టుపై ఇచ్చిన రూ.1000 రాయితీని పునరుద్దరించాలి. చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా పథకాన్ని తిరిగి అమలుచేయాలి. చేనేత కార్మికులకు రాయితీ విద్యుత్ అందించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్థ చర్యల కారణంగా చేనేతరంగం సంక్షోభంలో కూరుకుపోయింది. ఒక్క ధర్మవరంలోనే 55మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకుంటే, ఆ కుటుంబాలను కనీసం పరామర్శించిన పాపాన పోలేదు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా చేనేతలకు రూ.111 కోట్ల రుణమాఫీ చేశాం.
చేనేత కార్మికులు కోరిన విధంగా చేనేత ముడిసరుకు, ఉత్పత్తులపై జిఎస్టీ రద్దుచేస్తాం. చేనేతల వస్త్రాలకు బ్రాండింగ్ చేసి, జాతీయస్థాయి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం. మగ్గాలున్న చేనేతలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తాం. సిల్క్ సబ్సిడీ, ఆరోగ్య బీమాలను పునరుద్దరిస్తాం. కంప్యూటర్ జకాటీల కొనుగోలుకు రాయితీపై రుణసౌకర్యం కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# వైసీపీకి చరిత్రలో గుర్తుండిపోయే ఘోర ఓటమి

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ పాలనలో రూ. 16 లక్షల కోట్లు పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అందులో రూ. 6 లక్షల కోట్లు పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయి. 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. ఈ విషయాన్ని శాసనమండలి సాక్షిగా వైసీపీ ప్రభుత్వమే చెప్పింది. విశాఖలో 3 సమ్మిట్ లు నిర్వహించాం. పరిశ్రమలకు కావాల్సిన భూమి, విద్యుత్, నీరు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాం. జగన్ రెడ్డి పాలనలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపి 14 స్థానంలో ఉందని కేంద్ర సంస్థ తేల్చింది. ఆ నివేదిక ప్రకారం దేశం మొత్తంలో 2019 అక్టోబరు నుంచి 2022 డిశంబర్ వరకు మొత్తం ఎఫ్ డిఐ లు రూ.13,42,389 కోట్లు. దీనిలో మన వాటా కేవలం 0.42 శాతం మాత్రమే. ఈ విషయం వైసీపీ నేతలకు సిగ్గనిపించకపోవచ్చు, కానీ దీనివల్ల రాష్ట్ర యువత నష్టపోతారు. పెట్టుబడులు రాకపోతే యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయి? ఇది ఎవరు చేసిన పాపం ? సహజవనరులు, సారవంతమైన భూములు, నైపణ్యం కల్గిన యువత ఉన్న రాష్ట్రం మనది. రాష్ట్రంలో 1 మేజర్, 11 మైనర్ పోర్టులున్నాయి. అలాంటి చోట ఎగుమతి సన్నద్ధత సూచీలో రాష్ట్రం 7వ స్థానంలో ఉంది. ప్రజావేదిక కూల్చివేత విధ్వంసంతో జగన్ రాష్ట్రంలో రివర్స్ పాలనకు తెరతీశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటేనే పారిశ్రామికవేత్తలు భయపడిపోతున్నారు. "పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాలని అనుకోవడం లేదు. ఎందుకంటే అక్కడి ప్రభుత్వం విధానాలను ఎప్పుడూ మారుస్తూ ఉంటుంది" అని - వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ అన్నారు. "ఏపీలో పెట్టుబడి పెట్టాలనుకున్నందుకు పశ్చాత్తాపపడుతన్నా" శశి శేఖర్, ఆక్మే సోలార్ హెూల్డింగ్స్, "జగన్ రెడ్డిది ప్రభుత్వ టెర్రరిజం. ఏపీపై పెట్టుబడిదారుల నమ్మకాన్ని జగన్ రెడ్డి చేతులారా నాశనం చేస్తున్నారు" అని మోహన్ దాస్ పాయ్, (అక్షయ పాత్ర సహ వ్యవస్థాపకులు), లులూ కంపెనీ ప్రతినిధులు భవిష్యత్ లో మళ్లీ ఏపీ ముఖం కూడా చూడం అన్నారంటే జగన్ రెడ్డి అరాచకం ఏ స్థాయిలో ఉందో అర్థం పడుతోంది. "పీపీఏలను రద్దు చేయడం తప్పు. పారదర్శకంగా వ్యవహరించకపోతే. పెట్టుబడులు, రాష్ట్రంలో అభివృద్ధి దెబ్బతింటుంది" కేంద్ర ఇంధన శాఖా మంత్రి ఆర్కే సింగ్ రాష్ట్రానికి లేఖ రాసినా వినలేదు. టీడీపీ హయాంలో తీసుకొచ్చిన అదానీ డేటా సెంటర్, రూ. 67,000 కోట్లు, స్టార్టప్ ఏరియా డెవలప్ మెంట్ ప్రాజెక్టు అమరావతి రూ. 50,000 కోట్లు, ప్రకాశం జిల్లాలో కాగిత పరిశ్రమ రూ. 28,000 కోట్లు, రిలయన్స్ ఎలక్ట్రానిక్ యూనిట్ తిరుపతి రూ. 15,000 కోట్లు, అమర్ రాజా లిథియం అయాన్ బ్యాటరిస్ ,చిత్తూరు రూ. 9,500 కోట్లు, లూలూ గ్రూపు విశాఖ రూ. 2,200 కోట్లు, ట్రైట్రాన్ బ్యాటరీస్, చిత్తూరు రూ. 727 కోట్లు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, విశాఖ రూ. 450 కోట్లు, జాకీ అనంతపురం రూ. 290 కోట్లు పెట్టుబడులతో ఒప్పందాలు కుదుర్చుకుంటే జగన్ రెడ్డి వాటిని కమీషన్ల కోసం వాటిని పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. కియా కార్స్ టీడీపీ హయాంలో శంకుస్థాపన చేసి మొదటి కారునుకూడా విడుదల చేశాం. కానీ జగన్ రెడ్డి మరోసారి ప్రారంభించారు. అప్పటికే అది ఉత్పత్తి ప్రారంభించింది కాబట్టి సరిపోయింది, లేదంటే దాన్ని కూడా వెళ్లగొట్టేవారు. ఏటీసీ టైర్స్, అపోలో టైర్స్, ఏషియన్ పెయింట్స్, కర్నూలు ఓర్వకల్ ఎయిర్ పోర్టు, కడప స్టీల్ ప్లాంట్ ఇవన్నీ నాడు మేం శంకుస్థాపన చేస్తే జగన్ రెడ్డి సిగ్గులేకుండా మళ్లీ శంకుస్థాపన చేస్తున్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా ఏపీలో రెన్యూవబుల్ ఎనర్జీని ప్రమోట్ చేసింది మా ప్రభుత్వమే. పంప్డ్ స్టోరేజీని కూడా ఏపీలోనే తొలిసారి మొదలు పెట్టాం. జగన్ రెడ్డి.. అధికారంలోకి రాగానే పిపిఎలు రద్దు చేశాడు. విద్యుత్ ఒప్పందాలు చేసుకున్న సంస్థలను వేధించాడు. చివరకు కోర్టుకు వెళ్లి వాళ్లు క్లియరెన్స్ తెచ్చుకున్నారు. అంతా నాశనం చేసి ఇప్పుడు తిరిగి ఒప్పందాలంటున్నాడు. కర్నూలు విత్తన పరిశ్రమను నాశనం చేశారు అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

### 500 ఎకరాలు ఎవరు కొట్టేశారు?

ప్రతిపక్షనేతగా నాడు జగన్ భోగాపురం ఎయిర్ పోర్ట్ కి రైతులు భూములివ్వొద్దని, ఇచ్చిన భూములు మేం అధికారంలోక వస్తే వెనక్కి ఇస్తామని చెప్పి కోర్టుల్లో కేసులు వేసి ఎయిర్ పోర్ట్ కి అడ్డుపడ్డారు అని చంద్రబాబు ఆరోపించారు. నాడు మేం భూసేకరణ పూర్తి చేసి 2019లో శంకుస్థాపన చేశాం. కానీ నేడు జగన్ రెడ్డి మళ్లీ శంకుస్థాపన పేరుతో డ్రామాలాడుతున్నారు. దేశంలో మొదటి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ హైదరాబాద్ లో 5 వేల ఎకరాల్లో నిర్మించిన ఘనత టీడీపీదే. ఎయిర పోర్ట్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందింది. భోగాపురం ఎయిర్ పోర్ట్ కి నాడు మేం 2700 ఎకరాలు కేటాయిస్తే ఇప్పుడు 2220 ఎకరాల్లో కడుతున్నారు. మిగిలిన 500 ఎకరాలు ఎవరు కొట్టేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి పెట్టబడులు ఎందుకు వెళ్లిపోయాయో చెప్పండి? నాలుగేళ్లలో ఎన్ని కంపెనీలు తెచ్చారు, ఎంతమందికి ఉద్యోగాలిచ్చారు? ఐటీ రంగం కుప్పకూలిపోయింది. దేశంలోని మొత్తం ఐటీ ఎగుమతుల్లో రూ. 11.59 లక్షల కోట్లయితే అందులో ఏపీ వాటా కేవలం 1290 కోట్లు (0.1 శాతం) మాత్రమే. సీ.ఎం.ఐ.ఈ నివేదిక ప్రకారం 2019 నాటికి 3.6 శాతం ఉన్న నిరుద్యోగిత రేటు 2023 నాటికి 6.5 శాతానికి పెరిగింది. జాతీయ స్థాయిలో పట్టభద్రుల నిరుద్యోగం 17.23 శాతం ఉంటే రాష్ట్రంలో 35.14 శాతం ఉంది. అంటే రెంటు రెట్లు అధికంగా ఉంది. రాబోయో రోజుల్లో ఇంకా పెరుగుతుంది. పోస్ట్ గ్రాడ్యుయేషన్, డిగ్రీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ రద్దు చేశారు. ఎస్.ఆర్.ఎం, విట్ వంటి ప్రవేట్ యూనివర్సిటీలపై పెత్తనం చెలాయిస్తున్నారు. తెలంగాణలో చదివేందుకు ఎంసెట్ కి 70 లక్షల మంది విద్యార్థులు ధరఖాస్తు చేస్తున్నారు. దీన్ని చూసి మీ రాష్ట్రంలో కాలేజీలు కూడా లేవా అంటూ తెలంగాణ మంత్రులు హేళన చేస్తున్నారు. యువతకు డీఎస్సీ లేదు, ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు లేవు అని చంద్రబాబు వివరించారు.

### కలిసి రాజకీయాలు చేయకూడదా?

దుష్ట చతుష్టయం, దత్తపుత్రుడు అంటున్నారు. అంటే రాష్ట్రంలో ఎవరూ కలిసి రాజకీయాలు చేయకూడదా? మీ తప్పుల్ని ప్రశ్నించకూడదా? అనై చంద్రబాబు ప్రశ్నించారు. రజనీకాంత్ హైదరాబాద్ గురించి మాట్లాడితే ఆయన్ని తిడుతున్నారు. రజనీకాంత్ ఇప్పుడు చెప్పారు. కానీ మన్మోహన్ సింగ్, బిల్ క్లింటన్ హైదారాబాద్ గొప్పతనం గురించి ఎప్పుడో చెప్పారు. హైదాబాద్ ని నాలెడ్జ్ ఎకానమీగా అభివృద్ధి చేసి ప్రపంచ పటంలో పెట్టిన ఘనత టీడీపీదే. మంచి పనులు చేస్తే ఎవరైనా కీర్తిస్తారు, చెడు పనులు చేస్తే దీకొడతారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటే చీకోడుతున్నారు. నాడు హైదరాబాద్ లో జరుగుతున్న అభివృద్ధి చూడడానికి ప్రపంచమంతా పోటీ పడే పరిస్థితి. వరల్డ్ బ్యాంక్ ప్రెసిండెంట్, టోనీ బ్లెయర్, బిల్ క్లింటన్, సింగపూర్, మలేసియా ప్రధాన మంత్రులు సైతం వచ్చారు. ప్రభుత్వ తప్పుల్ని ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా ఉన్మాదుల మాదిరి విరుచుకుపడుతున్నారు. సిగ్గులేకుండా స్టిక్కర్లు ఇళ్లకు అంటిస్తారా ? వైసీపీ నేతల ముఖాలకు ఖైదీ నెం. 6093 రాసుకుని అంటించుకోండి. ప్రజల మధ్య కుల,మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ప్రజలు వీటికి బలికావొద్దు. పవన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే కాపు నాయకుల చేత తిట్టిస్తునారు. ప్రజలు జగన్ రెడ్డి కుట్రకు బలి కావద్దని ప్రజలంతా చైతన్యవంతులై వైసీపీ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

### కేంద్రం చెప్పినా వినలేదు

అమరావతి పూర్తయితే రాష్ట్రానికి రూ.2 నుంచి 5 లక్షల కోట్ల ఆదాయం వచ్చేది. పోలవరం పూర్తయ్యి ఉంటే ప్రతి ఎకరాకు నీరందేది, నదులు అనుసందానం జరిగి ఉంటే అసలు కరువు ఉండేది కాదు అని చంద్రబాబు చెప్పారు. కేంద్రం చెప్పినా వినకుండా పోలవరం కాంట్రాక్టు సంస్థను మార్చారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే కాఫర్ డ్యాం కొట్టుకుపోయిందని ఐఐటీ హైదరాబాద్ నివేదిక ఇచ్చింది. డబ్బులిచ్చి సర్వేలు చేయించి మళ్లీ మీ బిడ్డ వస్తానం టున్నాడు. ఇది బిడ్డ కాదు కాన్సర్ గడ్డ . ఇతన్ని భరించే శక్తి రాష్ట్ర ప్రజలకు లేదు. 11 కేసుల్లో ఏ1 ముద్దాయి, నాలుగేళ్లలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలతో వేల కోట్లు కొల్లకొట్టారు. 40 ఏళ్ల నుంచి నిజాయితీగా వ్యాపారం చేస్తున్న బీసీ నేత ఆదిరెడ్డి అప్పారావు, వాసులై అక్రమ కేసులు పెట్టారు. వాళ్ల వ్యాపారాలపై జగన్ ప్రతాపం ఏంటి? రాష్ట్రంలో ఎవరూ వ్యాపారాలు చేయకూడదా? జగన్ కి సిమెంట్ కంపెనీలు, విద్యుత్ కంపెనీలకు డబ్బులెక్కడి నుంచి వచ్చాయి. అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ అన్నారు ఏమైంది? స్కిల్ డెవలప్ మెంట్ పై అక్రమ కేసులు పెట్టారు. తన నేరాల్ని కప్పి పెట్టుకుని ఎదుటివారిపై బురద చల్లడటే జగన్ పని అని చంద్రబాబు విమర్శించారు. ప్రత్యేక హెూదా ఎక్కడ జగన్ రెడ్డి విభజన హామీలు ఎక్కడ సమాధానం చెప్పాలి. రాష్ట్రానికి సంబంధం లేని ముగ్గురు వ్యక్తులకు రాజ్యసభ ఎలా కట్టబెడతారో ప్రజలకు చెప్పాలి? అని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పనిచేసే ప్రతి మీడియా సంస్థలో పనిచేసేవారికి విలువ లేకుండా చేస్తున్నారన్నారు.





# అధికారంలోకి రాగానే దళితులకు భూకేటాయింపులు

(మొదటి పేజీ తరువాయి)



కార్యక్రమాలను రద్దు చేసాడు. టీడీపి సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉంది. దళితుల్లో ఉన్న 62 ఉపకులాలకు న్యాయం చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశీ విద్య పథకం తిరిగి ప్రారంభించి, అంబేద్కర్ గారి పేరు పెడతాం. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేసి వైసిపి నాయకులు లాక్కున్న దళితుల భూములు అన్ని తిరిగి దళితులకు అందిస్తామని లోకేష్ వెల్లడించారు. తాను మంత్రిగా వున్న సమయంలో సిసి రోడ్లు, త్రాగునీరు, ఎల్ఈడి వీధి దీపాలు అన్ని మొదట ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన తరువాతే మిగిలిన కాలనీల్లో మొదలుపెట్టేలా నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. దళితులకు జగన్ పీకింది, పొడిసింది ఎంటి అని నేను అంటే ఫేక్ వీడియో తయారు చేసి హడావిడి చేస్తున్నారు. జగన్ చెబితే ఎవరూ నమ్మడం లేదు అని భారతీ రెడ్డి గారిని రంగంలోకి దింపారు. ఆవిడ ఒక ఫేక్ వీడియో తయారు చేసి నేను దళితుల్ని హత్య చేశానని అసత్య ప్రచారం చేస్తున్నారు. నేను ఇప్పటికే అనేక సార్లు సవాల్ చేసాను. నేను దళితుల్ని అవమానపర్చానని నిరూపిస్తే నేను రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటాను.

నిరూపించలేకపోతే సాక్షి మీడియా ని మూసేస్తారా భారతీ రెడ్డి గారు? అని లోకేష్ ప్రశ్నించారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్, ఇసుక అక్రమాల పై పోరాడినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టారు, మాస్క్ వేసుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. వైసిపి నాయకుల అవినీతి పై పోరాడినందుకు డాక్టర్ అనితా రాణిని వేధించారు. జే బ్రాండ్ లిక్కర్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ ని చంపేశారు. ఇన్ని దారుణాలు జరిగితే మంత్రి సురేష్ చొక్కా విప్పి ఎందుకు జగన్ ముందు ధర్నా చెయ్యలేదు. నన్ను అడ్డుకోవడానికి వచ్చిన కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ జగన్ ని ఎందుకు అడ్డుకోలేదు. అని ప్రశ్నించారు.

### వర్గీకరణతో మేలు

2001 లో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ వర్గీకరణ చేసింది చంద్రబాబు. దాని ద్వారా మాదిగ, ఉప కులాలకు 27 వేల ఉద్యోగాలు వచ్చాయి.

వేల మందికి మెడిసిన్, ఇంజనీరింగ్ సీట్లు వచ్చాయి. అని లోకేష్ తెలిపారు. వైయస్ వేయించిన కేసు కారణంగా వర్గీకరణ ఆగిపోయింది. ఆ తరువాత జరిగిన నాటకం, జగన్ పాలనలో జరుగుతున్న నాటకం మీరు చూస్తున్నారు. సుప్రీం కోర్టు పార్లమెంట్ లో చట్టం ద్వారా వర్గీకరణ చెయ్యాలని డైరెక్ట్ చేసింది. ఆ ప్రక్రియ ఆలస్యం అయ్యే అవకాశం ఉండటంతో చంద్రబాబు జీఓ 25 తీసుకొచ్చి సంక్షేమ కార్యక్రమాల అమలులో వర్గీకరణ తీసుకొచ్చారు. ఏ ప్రాంతంలో ఏ సామాజిక వర్గం ఎక్కువ ఉంటే వారికి ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యేలా జీఓ 25 తీసుకొచ్చారు చంద్రబాబు అని లోకేష్ వివరించారు. జీఓ 25 వలనే జగన్ మూడు కార్పొరేషన్లు తీసుకొచ్చారు.మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. కానీ ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఒక్కరికి రుణం ఇవ్వలేదు అని విమర్శించారు. 2018 లో సుప్రీం కోర్టులో ఒక కేసు విషయంలో ఎస్సీ, ఎస్టీ చట్టం లోని కొన్ని సెక్షన్లు తొలగించేలా తీర్పు ఇచ్చినప్పుడు పోరాడింది టీడీపి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలి అని మొదట మాట్లాడింది చంద్రబాబు. అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. ఎస్సీ ప్రజాప్రతినిధులను రాష్ట్రపతి వద్దకు పంపి పోరాడింది టీడీపి. కేసులో ఇంప్లీడ్ అయ్యి ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని యధాతథంగా ఉండేలా పోరాడింది టీడీపి మాత్రమే. ఆ రోజు ఎస్సీ, ఎస్టీ చట్టం నిర్వీర్యం అవుతుంటే జగన్ కనీసం నోరెత్తి మాట్లాడలేదు. తీర్మానం చేస్తుంటే అసెంబ్లీ కి జగన్ రాలేదు. నేను నా జీవితంలో మొదటి పోలీస్ స్టేషన్ కి వెళ్ళింది ఒక దళిత యువతీ కుటుంబానికి న్యాయం చెయ్యమని పోరాటం చేసినందుకు.

గుంటూరులో రమ్య అనే దళితయువతిని ఒక మృగాడు నడి రోడ్డు మీద హత్య చేసాడు. ఆ కుటుంబానికి న్యాయం చెయ్యమని అడిగినందుకు నన్ను స్టేషన్ కి తీసుకెళ్లారు. రమ్య కుటుంబానికి 5 లక్షలు సాయం చేసాం. న్యాయ పోరాటానికి కూడా సాయం చేసాం. అమరావతి దళిత రైతుల కోసం పోరాడినందుకు రెండో సారి స్టేషన్ కి వెళ్ళాను అని లోకేష్ వివరించారు. కావాలి లో వైసిపి నాయకులు వేధింపులు తట్టుకోలేక దళిత యువకుడు కరుణాకర్ ఆత్మహత్య చేసుకుంటే టీడీపి ఆదుకుంది. 15 లక్షల ఆర్థిక సాయం అందించి తనఖాలో ఉన్న ఇల్లు విడిపించి కుటుంబానికి అందజేసాం.దళిత యువతి స్నేహాలతను చంపేస్తే పోరాడింది టీడీపి. రెండు లక్షల ఆర్థిక సాయం అందించాం.రేపల్లె రైల్వే స్టేషన్ లో ఒక దళిత మహిళ పై అత్యాచారం జరిగితే ఆమె న్యాయం చెయ్యాలి అని పోరాడింది టీడీపి. ఆమె కు రెండు లక్షల ఆర్థిక సాయం చేసింది టీడీపి అని చెప్పారు.

### లబ్ధిదారులను ఆదుకుంటాం

ఎన్ఎస్ఎఫ్డీసి పథకం ద్వారా ఇన్నోవాలు, జేసిబిలు పొందిన వారు జగన్ పాలన లో అనేక ఇబ్బందులు పడుతున్నారు. జగన్ పాలన, కరోనా కారణంగా ఇబ్బంది పడిన లబ్ధిదారులను టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదుకుంటాం. స్మశానం భూములు లేవని ఎంతో మంది నా దృష్టికి తీసుకొచ్చారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితుల స్మశానం కోసం భూములు కేటాయిస్తాం. మౌలిక వసతులు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ సుబ్రమణ్యం ని హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే సన్మానం చేసి పాలాభిషేకం చేశారు.సుబ్రమణ్యం కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం చేసింది టీడీపి. పోరాడిన మా ఎస్సీ నాయకుడు ఎంఎస్ రాజు, దళిత నాయకుల పై లాఠీ ఛార్జ్ చేయించింది జగన్ ప్రభుత్వం.జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల లో దళిత మహిళ నాగమ్మను కిరాతకంగా హత్యచేస్తే టీడీపి నాయకులు పోరాడారు. పోరాడిన ఎస్సీ నాయకులు ఎంఎస్ రాజు, అనిత గారి పైనే ఎస్సీ,ఎస్టీ కేసు పెట్టారు. టీడీపి హయాంలో 3 వేల ఎకరాలు భూమి కొనుగోలు చేసి మరీ దళితులకు ఇచ్చాం. ఇప్పుడు జగన్ ప్రభుత్వం వాటిని వెనక్కి తీసుకుంది. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీలకు భూమి కేటాయింపు కార్యక్రమం మళ్ళీ ప్రారంభిస్తామని వెల్లడించారు. విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్ చేశారు. విదేశీ విద్య పథకం కి అంబేద్కర్ పేరు తొలగించడం దుర్మార్గం. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశీ విద్య పథకం అమలు చేస్తాం. జగన్ పేరు తొలగించి అంబేద్కర్ గారి పేరు పెడతాం.దళితుల పై అనేక అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. దీని పై విచారణ చేసి అక్రమ కేసులు పెట్టిన అధికారుల పై చర్యలు తీసుకుంటామని హామీ యిచ్చారు.

### సంక్షేమ కార్యక్రమాలు పునరుద్ధరిస్తాం

టీడీపి పరిపాలనలో ఎప్పుడూ ఎస్సీల పై దాడులు జరగలేదు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఎస్సీలకు అమలు చేసిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు తిరిగి అమలు చేస్తాం. దళితులకు టిడ్కో ఇళ్లు కేటాయిస్తాం. టీడీపి హయాంలో ఎస్సీ ల కోసం 40 వేల కోట్లు ఖర్చు చేసాం. జగన్ పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. ఎస్సీలకు 100 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. దళితులు అంతా ఎవరి హయాంలో న్యాయం జరిగిందో అర్థం చేసుకోవాలి అని లోకేష్ కోరారు. కోడుమూరు నియోజకవర్గం లో టీడీపి నలభై ఏళ్లుగా గెలవలేదు. ఈ సారి టీడీపి ని గెలిపించండి కోడుమూరు కి అభివృద్ధి ని పరిచయం చేస్తామని వెల్లడించారు.







# అన్నదాతలను ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

తన సొంత ప్రచారం కోసం తిరిగి దాన్నే ప్రారంభోత్సవం అంటూ ఫుల్ పేజీ యాడ్ లకు ప్రభుత్వ ధనం భారీగా ఖర్చు చేస్తున్నారు. ఇవ్వాల్సిన అవసరం లేకున్నా కేవలం కమీషన్ల కోసం హిందూజాలకు, అమూల్ కు వేలకోట్లు ప్రభుత్వ ధనం ఇస్తున్నారు. ఈ దుబారా చేయకుండా రైతులకు ఎందుకు ఇవ్వడం లేదు? కోస్తా, రాయలసీమ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో ధాన్యంతో పాటు మిరప, మొక్కజొన్న, పసుపు, శనగ, వేరుశనగ, మామిడి, అరటి, ఇతర ఉద్యాన పంటలు దెబ్బతిని రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారు. అకాల వర్షానికి ఆరబెట్టిన ధాన్యం తడిచి నష్టపోతే.. అది వ్యాపారుల పంట అని అసత్యాలు రాస్తున్నారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. కళ్లాల్లో ఆరబోసిన పంట దెబ్బతింది. రైతులకు గోనె సంచులు కూడా సరఫరా చేయలేని పరిస్థితుల్లో జగన్ రెడ్డి ఉన్నారు.

కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పసుపు, మొక్కజొన్న రోజూ తడుస్తూనే ఉన్నాయి. ఓ వైపు అకాల వర్షాలు, మరోవైపు పండించిన పంటలకు మద్దతు ధర దక్కకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ లో కురిసిన అకాలవర్షాలకు కూడా 2 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు గురై ఏడుగురు వరకు దుర్మరణం పాలయ్యారు. అసలు ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయో కూడా అంచనాలు రూపొందించకపోవడం జగన్ రెడ్డి నిర్లక్ష్య రైతు రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనం. దీంతో రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే రాష్ట్రం రెండో స్థానంలో నిలిచింది. రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో ఉంది. నాలుగేళ్లలో దాదాపు 3వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డా దిద్దుబాటు చర్యలు చేపట్టడం లేదు. అకాల వర్షాలతో ఒక్కో రైతు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.లక్ష వరకు నష్టపోయారు. పంట నష్టం



అంచనాలు రూపొందించి తక్షణమే పరిహారం అందించాలి అని చంద్రబాబు డిమాండ్ చేశారు.

టిడిపి తరపున ప్రభుత్వానికి చేయాల్సిన డిమాండ్ లపై చంద్రబాబు సమావేశంలో నాయకులకు వివరించారు.

1. నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతుకు ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం అందజేయాలి.
2. మిర్చి, అరటి, మామిడి రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలి.
3. పిడుగుపాటు గురై మరణించిన కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందించాలి.
4. అకాల వర్షాలకు దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి.

5 రైతులకు తగినన్ని నాణ్యమైన గోనె సంచులు సరఫరా చేయాలి

6 తరుగు పేరుతో రైతుల్ని దోచుకోవడం అరికట్టాలి.

7 ఆత్మహత్య చేసుకున్న రైతులకు పరిహారం ఎందుకు ఇవ్వడం లేదు? అని చంద్రబాబు ప్రశ్నించారు.

## అన్నమయ్య ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపడతాం

నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నమయ్య ప్రాజెక్ట్ మరమ్మతు పనులు చేపట్టి కోడుమూరు మండల రైతుల సాగునీటి కష్టాలు తీరుస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం కోడుమూరు మండలం లద్దగిరి, అల్లీనగరం, కొండాపురం, యర్రదొడ్డి, చిల్లబండ గ్రామాల రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దశాబ్దాల క్రితం తుంగభద్ర లో లెవల్ కెనాల్ (ఎల్ఎల్ సి) నుంచి మా పొలాలకు రెండు పంటలకు నీరిచ్చారు. గత పదేళ్లుగా నీళ్లు రావడం లేదు. మా గ్రామాలకు వచ్చే కాలువకు బావులవంపు వంక పైనుంచి 20 సైఫన్లు (పైపులు) వర్షపునీరు కిందకు వెళ్లేలా అమర్చారు. ఆ పైపులు శిథిలమైనందున కొత్తవి ఏర్పాటుచేసి, పైనుంచి వచ్చే కాల్వకు మరమ్మతులు చేపట్టాలి. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్య పరిష్కరించండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వైసిపి ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు నిర్మించకపోగా, చిన్నచిన్న మరమ్మతు పనులు కూడా చేయలేని దివాలాకోరు స్థితిలో ఉంది. గత టిడిపి హయాంలో రాయలసీమలో ప్రాజెక్టుల కోసం రూ.11,700 ఖర్చుచేస్తే, జగన్ అధికారంలోకి వచ్చాక 10శాతం కూడా ఖర్చుచేయలేదు. మరమ్మతులు చేయకపోవడంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61మంది ప్రాణాలు కోల్పోయారు అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.





## ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం

నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చాక ఇసుకమాఫియాపై ఉక్కుపాదం మోపుతాం, అనుగొండ వాగు పూడిక తీత చేపట్టి ముంపుబారిన పడకుండా రక్షణ కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం హంద్రీనీవా నుంచి పైపుల వేసుకొని మా గ్రామ ప్రజలు దాహార్తి తీర్చుకుంటున్నాం. హంద్రీనావా నుంచి కొందరు ఇసుకను అక్రమంగా తవ్వి, తరలించడంతో భూగర్భజలాలు ఇంకిపోయి, తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం. అనుగొండ గ్రామాన్ని ఆనుకొని ఉన్న వాగు పూడిపోయి వర్షాలు పడినపుడు నీరు గ్రామంలోకి వస్తోంది. మా గ్రామం ముంపు బారిన పడకుండా పూడిక తీయించాలి. ఇసుక అక్రమరవాణాను అరికట్టి మా గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక గత నాలుగేళ్లలో జగన్ అండ్ కో ఇసుక అక్రమరవాణా ద్వారా రూ.10వేల కోట్లు దోచుకున్నారు. ఇసుక అక్రమ తవ్వకాల కోసం అన్నమయ్య ప్రాజెక్టు వద్ద వరదల సమయంలో గేట్లు ఎత్తకపోవడంతో 61మంది అమాయక ప్రజలు బలయ్యారు. ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోనే ఇసుక మాఫియా రాష్ట్రవ్యాప్తంగా పేట్రేగిపోతోంది అని లోకేష్ ఆరోపించారు.



చైతన్యరథం

# గల్ఫ్ దేశాల్లో అంబరాన్ని తాకనున్న ఎన్టీఆర్ శతజయంతి, టీడీపీ మహానాడు వేడుకలు

**మే 5 నుంచి జూన్ 2 వరకు ఉత్సవాలు నిర్వహణ - ఏపీ నుంచి పలువురు టీడీపీ నేతలు హాజరుకానున్నట్లు వెల్లడి**




ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, టీడీపీ మహానాడును ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సలహాలు, సూచనలతో... డాక్టర్ రవికుమార్, బుచ్చిరాంప్రసాద్‌ల పర్యవేక్షణలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని ఎన్.ఆర్.ఐ టీడీపీ గల్ఫ్‌కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధకృష్ణ వెల్లడించారు. మే 5వ తేదిన ఖతార్‌లో జరిగే ప్రారంభోత్సవాలకు సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఖతార్ టీడీపీ అధ్యక్షులు గొట్టిపాటి రమణయ్య, సత్య తెలిపారు. గల్ఫ్ దేశాల్లో అంగరంగ వైభవంగా జరగనున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, టీడీపీ మహానాడుకు ఏపీ నుంచి మాజీ మంత్రులు కే.ఎస్ జవహర్, గొల్లపల్లి సూర్యరావు, బుచ్చయ్యచౌదరి, వంగలపూడి అనితతో పాటు పలువురు అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ కుటుంబ సభ్యులు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ ఉత్సవాలకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను నేతలు ఆన్‌లైన ద్వారా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 12వ తేదిన ఎన్.ఆర్.ఐ టీడీపీ కువైట్ 1 ఆధ్వర్యంలో మినీ మహానాడును ఖైతాన్‌లో నిర్వహిస్తున్నామని. ఈ కార్యక్రమానికి ఏపీ నుంచి శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, టీడీపీ నాయకులు వంగవీటి రాధకృష్ణ, వి.ఎస్. అమీర్ బాబు, కొనిరెడ్డి రితేష్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రతాప్‌రాజు, మాజీ ఏపీ.ఎన్.ఆర్.టీ సభ్యులు వేమూరి రవి, ఎన్.ఆర్.ఐ టీడీపీ కోర్డినేటర్ బుచ్చిరామ్ ప్రసాద్‌లు పాల్గొంటున్నారని టీడీపీ కువైట్ అధ్యక్షులు నాగేంద్ర బాబు, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ స్పష్టం చేశారు.

**మే 12న సౌదీ అరేబియాలో శతజయంతి ఉత్సవాలు**

సౌదీ అరేబియాలో డమ్మామ్ నందు మే 12వ తేదిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, మహానాడును కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని సౌదీ అరేబియా టీడీపీ అధ్యక్షులు ఖాలిద్ సైపుల్లా, కార్యదర్శి భాస్కర్ తెలిపారు.

**యూఏఈలో మే 20న వేడుకలు...**


యూఏఈలో మే 20న శతజయంతి ఉత్సవాలు, మహానాడు కార్యక్రమం జరుగుతున్నట్లు అధ్యక్షులు విశ్వేశ్వరరావు, గల్ఫ్‌కౌన్సిల్ సభ్యులు బాషా, గల్ఫ్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ తులసికుమార్, తెలిపారు.

**బహారైన్‌లో మే 26న ఉత్సవాలు...**

బహారైన్‌లో మే 26న జరుగుతున్నట్లు అక్కడి అధ్యక్షులు రఘునాథ్, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు హరిబాబు తెలిపారు. ఒమాన్‌లో మే 26న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలతో పాటు బ్లడ్ డొనేషన్ క్యాంపు కూడా నిర్వహిస్తున్నామని అధ్యక్షులు ఇమాం మహమ్మద్, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు నల్లి హరిబాబు తెలిపారు.

**జూన్ 2న కువైట్ -2 ఆధ్వర్యంలో సంబరాలు...**

జూన్ 2న ఎన్.ఆర్.ఐ టీడీపీ కూవైట్ - 2 ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, మహానాడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. ఈ కార్యక్రమానికి ఏపీ నుంచి టీడీపీ నేతలు గౌతు శిరీష, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మహాసేన రాజేష్‌లు పాల్గొంటున్నారని పార్టీ అధ్యక్షులు ఈశ్వర్‌నాయుడు, గల్ఫ్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ సుధాకర్‌రావు తెలిపారు.




## శకపురుషుని శతవసంతాల కరపత్రిక విడుదల

**నార్వేలో వంద తెలుగు సంఘాల భాగస్వామ్యంతో ఎన్టీఆర్ శతవసంతాల**




వంద తెలుగు సంఘాల భాగస్వామ్యంతో ఎన్టీఆర్ శతవసంతాల వేడుక శకపురుషుని శతవసంతాల పేరుతో కరపత్రికను విడుదల చేసిన నార్వే ప్రతినిధిలు వీధి అరుగు, నార్వే ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా 100 తెలుగు సంఘాల భాగస్వామ్యముతో నిర్వహిస్తున్న "శకపురుషుని శతవసంతాలు" కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలని నార్వే ప్రతినిధిలు ఆత్మీయ ఆహ్వానాన్ని పలికారు. 28 మే 2023నాటికి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ కి.శే. నందమూరి తారకరామారావు శతవసంతాలు పూర్తిచేసుకోనున్న సందర్భముగా ఎన్టీఆర్‌ని ఒక ప్రత్యేకమైన రీతిలో గుర్తుచేసుకునే విధంగా అపూర్వముగా రూపందించబడిన కార్యక్రమే ఈ శకపురుషుని శతవసంతాల వేడుక అని తెలిపారు. ఈ కార్యక్రమం భారత కాలమానం ప్రకారం 27 మే 2023, రాత్రి 8 గంటల నుంచి ప్రారంభం కానుందని, ప్రసారమాధ్యమాలు ద్వారా ఈ కరపత్రాన్ని దయచేసి అందరితో పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమనికి సుధాకర్‌రావు కుదరవల్లి (కార్యక్రమం), శిరీష తూమగుంట్ల (యూఎస్‌ఏ), పావని రాగిపాని (ఆస్ట్రేలియా/న్యూజిలాండ్), విక్రమ్ సుఖవాసి (మిడిల్ ఈస్ట్/ ఫార్ ఈస్ట్), భార్గవ్ వై (భారతదేశం), లక్ష్మణ్ వెన్నెపురెడ్డి (ఆఫ్రికా) మోహన్ ఆరేటి (యూరోప్), నవీన్ సామ్రాట్ జటగడుగు(యూకే), లక్ష్మీ రాయవరపు (కెనడా), అశోక్ కుమార్ పారా (సలహాదారులు) సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు.



## మాచవరంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

వైసీపీ ప్రభుత్వం వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో వైసీపీ వాళ్ళ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి, ప్రజలకు వైసీపీ వారు చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను తెలియజెప్పి, ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలిచి వెన్ను తట్టి మేమున్నాం అంటూ గట్టి భరోసా ఇచ్చేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు తలపెట్టిన కార్యక్రమం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా మాచవరం మండలం, గాంధీనగర్ గ్రామంలో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురజాల టౌన్‌లోని టిడిపి నాయకులు, కార్యకర్తల నడుమ "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - ఇదేం ఖర్మ మన గురజాలకి" ప్రోగ్రాంని నిర్వహించారు. యరపతినేని గాంధీనగర్ గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి వారి సమస్యలను, వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పనితీరును, వారి వైఫల్యాలను ప్రజలకు వివరించి, వారి వద్ద నుండి అభిప్రాయ సేకరణ చేశారు.

చైతన్యరథం

## ఉత్తరాంధ్ర ద్రోహి జగన్: అచ్చెనాయుడు



ఉత్తరాంధ్ర ద్రోహి జగన్ రెడ్డి అని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. తన అవలక్షణాలను ఎదుటివారికి అంటగట్టడం జగన్‌రెడ్డి నైజం. దోచుకో పంచుకో తినుకో అనే దోపిడీకి నిలువెత్తు రూపం జగన్ రెడ్డి. విశాఖలో 40వేల కోట్ల విలువైన భూములను దోచుకున్నారు. నాడు ఉచిత ఇసుక నేడు భకాసురుల్లా బొక్కేస్తున్నారు. రూ.10వేల కోట్లు దోచుకున్నారు. నాసిరకమైన మద్యాన్ని ప్రజలపై రుద్దుతూ.. రూ.41 వేల కోట్లు మింగేశాడు. గనులు దోచేస్తున్నారు. కొండలు కొల్లగొడుతున్నారు. భూములు స్వాహా చేస్తున్నాడు. దొరికినదంతా దోచుకుంటూ. రాష్ట్రాన్ని గుల్ల చేస్తూ.. ప్రతిపక్షాలపై నిందలేయడం అలవాటైపోయింది. దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నారు. పోలవరం నాశనం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని నిర్వీర్యం చేశాడు. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పరోక్షంగా సహకరిస్తున్నాడు. విశాఖ రైల్వే జోన్ లేదు. భోగాపురం ఎయిర్ పోర్ట్ భూముల్లో 500 ఎకరాలు కొట్టేయడానికి రిజర్వ్ చేసుకున్నాడు. రుషికొండను బోడిగుండు చేశాడు. పోర్టులను ధారాదత్తం చేస్తున్నారు. జీవో నెం.3 ద్వారా ఆదివాసీల ప్రయోజనాలకు గండి కొట్టాడు. విద్యుత్ ప్లాంట్ల పేరుతో 75వేల ఎకరాల ఆదివాసియుల భూముల కబ్జాకు తెరలేపారు. ఈరకంగా జగన్ రెడ్డి ఉత్తరాంధ్ర ద్రోహిగా మారారు. పేదలకు రూ.10 ఇచ్చి.. రూ.100 కొట్టేస్తున్నాడు. రూ.6 లక్షల కోట్లు అప్పు చేసి 4 ఏళ్లల్లో రూ.2 లక్షల కోట్లే డీబీటీకి ఇచ్చారు. మిగిలిన రూ.4 లక్షల కోట్లు ఏమయ్యాయి. చంద్రబాబు నాయుడు పన్నులు, ఛార్జీలు, ధరలు పెంచకుండా తక్కువ బడ్జెట్ ఉన్నా మూడేళ్లలో సంక్షేమానికి రూ.2లక్షల కోట్లు ఖర్చు చేశారు. జగన్ రెడ్డి పన్నులు, ఛార్జీలు, భారాలు వేసి నాలుగేళ్లలో రూ.2లక్షల కోట్లు ఇచ్చాడు. అమ్మఒడి రూ.13వేలు.. నాన్న బుడ్డీ రూ.72 వేలు కొట్టేశారు. నాశిరకం మద్యంతో మహిళల మాంగళ్యాలు తెంచుతున్నారు. డ్రైవర్లకు రూ.10వేలు ఇచ్చి పోలీసులు, ఆర్టీవోల జరిమానాలు, మద్యం రేట్లు డీజిల్ రేట్లు పెంచి రూ.లక్ష కొట్టేస్తున్నారు. ప్రశ్నిస్తున్నాడని బాబాయ్ గొడ్డలివేటును గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. తల్లి, చెల్లిని తరిమేసిన నీకంటే పెత్తందారుడు ఎవరుంటారు జగన్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు.

## గుడివాడ అక్రమ క్యాసినోపై అప్పుడే ఫిర్యాదు చేశాం: వర్ల రామయ్య



గుడివాడ అక్రమ క్యాసినో పై అప్పుడే కృష్ణా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని, అప్పుడే చర్యలు తీసుకొని వుంటే థాయిలాండ్ లో తెలుగు వారు అరెస్ట్ అయి జైల్లో మగ్గాల్సిన దౌర్భాగ్యం ఉండేది కాదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిజిపికి రాసిన లేఖలో వివరించారు. 2022 జనవరిలో కొడాలినాని గుడివాడలో అక్రమ క్యాసినో నిర్వహించారని, నాడు మద్యం ఏరులై పారించి అశ్లీల నృత్యాలతో జూదం ఏర్పాటు చేశారని, కె-కన్వెషన్ లో జూదం ఆడేందుకు డబ్బులు లేనివారికి స్పాట్ లో లోన్ పొందే ఏర్పాట్లు కూడా చేశారనే వార్తలు వచ్చాయి అని అన్నారు. జూదంలో పాల్గొన్న అనేకమంది స్థిర, చర ఆస్తులు కూడా పోగొట్టుకున్నారని, దాదాపు రూ.500 కోట్లు వరకు వ్యాపారం జరిగినట్లు సమాచారం. అక్రమ క్యాసినో కోసం తీసుకొచ్చిన అమ్మాయిలు ఇండిగో విమానంలో విజయవాడ నుంచి బెంగుళూరు ప్రయాణం చేసారని. గుడివాడ అక్రమ క్యాసినో నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటూ కృష్ణా జిల్లా ఎస్పీకి మేం నాడు ఫిర్యాదు కూడా చేశామన్నారు. దీనిపై విచారణ చేయాలని కృష్ణా జిల్లా ఎస్పీ నూజివీడు డీఎస్పీని ఆదేశించారు. కానీ, విచారణ సరిగా చేయలేదని, అక్రమ క్యాసినోపై తెదేపా అధినేత ఒక నిజనిర్ధారణ కమిటీ వేయడం జరిగిందన్నారు. నిజనిర్ధారణ కమిటీ గుడివాడ వెళ్లే క్రమంలో వైకాపా గూండాలు అడుగడుగున అడ్డుకున్నారని, నిజనిర్ధారణ కమిటీ సభ్యులను పోలీసులు కె-కన్వెషన్ సెంటర్‌లోకి అనుమతించ లేదన్నారు. నిజనిర్ధారణ కమిటీ రిపోర్టుతో అక్రమ క్యాసినో నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా ఎస్పీని, కలెక్టర్‌ను సైతం కోరాం. డీజీపీని కలిసే ప్రయత్నం చేసినప్పటికీ వైకాపానేతల వత్తిడితో కలిసేందుకు అవకాశం ఇవ్వలేదన్నారు. మేం గతంలో అక్రమ క్యాసినో నిర్వాహకులపై అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా పోలీసులు వారికి సహకరించారు. కొంతమంది పోలీసు అధికారుల సహకారంతో వైకాపా గూండాలు టిడిపి నిజనిర్ధారణ కమిటీ సభ్యులపై దాడి చేశారు. గుడివాడ అక్రమ క్యాసినో నిర్వాహణపై నిష్పాక్షిక విచారణ చేసేలా నిజాయితీపరుడైన అధికారిని నియమించండి.

## యువగళం పాదయాత్రపై వైసీపీ నేతలు ఈర్ష్యాద్వేషాలతో ఉన్నారు: ఎంఎస్ రాజు



"ఎక్కడికక్కడ స్థానిక సమస్యలను ఎత్తిచూపుతూ, ప్రజలకష్టాలను తెలుసుకుంటూ, అధికారపార్టీ ఎమ్మెల్యేల అవినీతి, అరాచకాల్ని ఎండగడుతూ, బహిరంగంగా సవాళ్లు విసురుతూ, టీడీపీ యువనేత నారాలోకేశ్ యువగళం పాదయాత్ర సాగుతోంది. ప్రజలు హర్షాతి రేకాలు, జయజయ ధ్వానాలతో ఆయన్ని స్వాగతిస్తున్న తీరు చూస్తుంటే, ఈ దోపిడీ ప్రభుత్వంపై, జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలపై ఎంత ఈర్ష్యాద్వేషాలతో ఉన్నారో అర్థమవుతోంది. కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ అవినీతిని ఆధారాలతో నిరూపించడానికి తాముసిద్ధం. అతనితో చర్చకు లోకేశ్ అవసరంలేదు.. మేం చాలు. కేకలు, అరుపులుమాని ఎప్పుడు, ఎక్కడచర్చకు వస్తాడో సుధాకర్ చెప్పాలని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్రఅధ్యక్షులు ఎం.ఎస్.రాజు వ్యాఖ్యానించారు. కోడుమూరు వైసీపీ ఎమ్మెల్యే సుధాకర్ అవినీతి, అక్రమాలు, దుర్మార్గాలను లోకేశ్ బహిరంగ సభసాక్షిగా ప్రజలకు వివరించారు. ఆక్రమంలో సుధాకర్ పోలీసుల్ని అడ్డుపెట్టుకొని అంబేద్కర్ మహానీయుడి విగ్రహం సాక్షిగా డ్రామాలు ఆడాడు. లోకేశ్ అనని మాటల్ని అన్నట్టుగా వక్రీ కరించడం, దుష్ప్రచారంచేయడం వైసీపీఎమ్మెల్యేలు, మంత్రులకు అలవాటైంది. లోకేశ్ ఏమన్నారో, ఏమి అనలేదో ఆధారాలతోసహా నిరూపించడానికి తాముసిద్ధం. సుధాకర్ అరుపులు, కేకలుమాని, పోలీసులు, అనుచరులులేకుండా ఎక్కడికి చర్చకు వస్తాడో రావొచ్చు. కోడుమూరు నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహంవద్ద అయినా, సుధాకర్ ఇంటివద్ద అయినా తాము ఆయన అవినీతిని, లోకేశ్ గారి వ్యక్తిత్వాన్ని నిరూపించడానికి సిద్ధం. ఎమ్మెల్యే సుధాకర్ అవినీతిచిట్టా మా వద్ద ఉంది. కర్ణాటక మద్యం అమ్మకాలు, ఎకరం రూ.8నుంచి రూ.9కోట్లు విలువచేసే గంగమ్మ చెరువుభూమిని ఆక్రమించడం, విజయవాడ నుంచి వచ్చిన తన స్నేహితులతో ఆభూమిని ప్లాట్లుగా మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చే యించడం, తనఅనుచరులతో ప్లాట్లు అమ్మించడం, అంగన్ వాడీ పోస్టుల్లో చేతివాటం చూపడం వంటి ఎమ్మెల్యే బాగోతాల్ని ఒక్కొక్కటిగా నిరూపించడానికి లోకేశ్‌సిద్ధం.

లోకేశ్ మాటల్ని వక్రీకరించి, రాక్షసానందం పొందడం కాదు దమ్ముంటే బహిరంగ చర్చకు రండి. చంద్రబాబు విదేశీ విద్య పథకం తీసుకొచ్చి, దానికి అంబేద్కర్ పెట్టిందే, దళిత, గిరిజన, బీసీవర్గాల్లోని యువతలో స్ఫూర్తి నింపడానికి అనిచెప్పారు. ఆయావర్గాల యువతీ యువకులు అంబేద్కర్ గారి స్ఫూర్తితో ఆయన్ని ఆదర్శంగా తీసుకొని, కష్టపడిచదివి ఉన్నత స్థానాలకు రా వాలన్నదే చంద్రబాబుగారి కల అని లోకేశ్ చెప్పారు. అలానే అధికారంలోకి వచ్చిన 4ఏళ్లలో జగన్ దళితులకు ఏంపొడిచాడని విదేశీవిద్య పథకానికి ఆయనపేరు పెట్టు కుంటాడని కూడా లోకేశ్ ప్రశ్నించారు. రజనీకాంత్ జనం మెచ్చిన సూపర్ స్టార్.. మీ నాయకుడిలా జైలుస్టార్ కాదని తెలుసుకో సుధాకర్. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ భారతదేశం గర్వించదగ్గ నటుడు, అలాంటి వ్యక్తిని కూడా విమర్శించేంతటి గొప్పవాడివా సుధాకర్ నువ్వు? నువ్వు, నీపార్టీఎమ్మెల్యేలు, మంత్రులు రజనీకాంత్ కాలిగోటికి కూడా సరిపోరు. రజనీకాంత్ మీ నాయకుడిలా జైలుస్టార్ కాదు.. అవినీతిస్టార్ కాదు. రజనీకాంత్ జగన్మోహన్ రెడ్డిని, ఆయనప్రభుత్వ విధానాల్ని ఎక్క డా ఏమీ అన్నదిలేదు. అదికూడా గ్రహించకుండా ఇష్టానుసారం ప్రపంచంగర్వించే నటుడిపై విమర్శలుచేస్తారా? సుధాకర్ కు నిజంగా సిగ్గు,శరం, ఆత్మాభిమానముంటే తనకు అన్యాయం జరిగేచోట పోరాడాలి. ఆయన అవమానాలు భరిస్తూ ఎందుకు బతుకుతున్నాడో అయనకే తెలియాలి. జగన్ ఎస్సీకార్పొరేషన్ నిర్వీర్యంచేసినా, సబ్ ప్లాన్ నిధులుదారిమళ్లిం చినా, దళితులపై దమనకాండ జరుగుతుంటే నోరెత్తలేని మీరు దళితుల్ని ఉద్ధరిస్తారా? లోకేశ్ గాలిపై సుధాకర్ లాంటి బచ్చాలు, సాక్షి మీడియా, వైసీపీప్రభుత్వం ఎంతగా దుష్ప్రచా రంచేసినా, ఎన్నికట్టుకథలు అల్లినా ప్రజలు నమ్మరని తెలుసుకోండి.

## పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తే చూస్తూ ఊరుకునేది లేదు

- టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



లోకేష్ యువగళం పాదయాత్రకు వైసీపీ నేతలు అడ్డంకులు కలిగించాలని చూస్తే ఊరుకునేది లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా హెచ్చించారు. అమరావతిలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ మంత్రులు ఎమ్మెల్యేలు దళితుల సంక్షే మం గురించి మాట్లాడే అర్హత కోల్పోయారని అన్నారు. లోకేష్‌పై కావాలనే వైసీపీ నేతలు విషప్రచారం చేస్తున్నారని, దళితులను కించపరిచే విధంగా లోకేష్ అనని మాటలను అన్నట్టుగా చిత్రీకరించడం దారుణ మన్నారు. దళితులను లోకేష్ ఎప్పుడు కించపరచలేదని, జగన్ మెప్పు కోసమే వైసిపిలోని కొంతమంది నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కోడుమూరులో లోకేష్ పాదయాత్రపై వైసీపీ నేతల దాడిని పాతర్ల రమేష్ ఖండించారు. వైసిపి అధికారం లోకి వచ్చాక రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని, డాక్టర్ సుధాకర్, సుబ్రహ్మణ్యం, వరప్రసాద్, కిరణ్, రమ్య అచ్చెన్న ఘటనలే ఇందుకు నిదర్శనమన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో దళితులపై హత్యలు హత్యాచారాలు దాడులు జరుగుతున్నప్పుడు వైసిపి మంత్రులు నిద్రపోయారా? అని ప్రశ్నించారు. లోకేష్‌పై వైసీపీ నేతలు చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకో వాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు.

## నేడు, రేపు గోదావరి జిల్లాలో చంద్రబాబు పర్యటన



టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రేపు, ఎల్లుండి ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో పర్యటిస్తారు. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి, రైతులను పరామర్శిస్తారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ధాన్యం తడిచిపోయి రంగు మారిపోతుంటే ప్రభుత్వం ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా చోద్యం చూస్తుంది. ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతును ఆదుకుని రైతుకు నష్టపరిహారం ఇప్పించాలి.

– గిడ్డి ఈశ్వరి, మాజీ ఎమ్మెల్యే



## పైడితల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న కోళ్ల దంపతులు



లక్కవరపుకోట మండలం, నిడిగట్టు గ్రామంలో శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవమునకు నిడిగట్టు గ్రామ పెద్దలు మరియు యువత ఆహ్వానం మేరకు విచ్చేసిన శృంగవరపుకోట నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోళ్ల దంపతులు పైడితల్లి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకుల సమక్షములో ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. నిడిగట్టు గ్రామ నాయకులు, మహిళలు మరియు యువత కోళ్ల దంపతులును పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్కవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకులు మల్లు నాయుడు, మాజీ జడ్పిటిసి కరెడ్ల ఈశ్వర్ రావు, చొక్కాకులు ప్రసాద్, మరియు నిడిగట్టు గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి రూ.10,000లు ఆర్థిక సహాయం



అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం శింగనమల మండలం నాగులగుడ్డం తాండ గ్రామంలో నివాసి శ్రీమతి రామవత్ సాలమ్మ రామవత్ పాండునాయక్ కుమార్తె లక్ష్మీ బాయి వివాహంకు 10000 వేలరుపాయలు ఆర్థిక సహాయం చేసిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు.

# మాజీ మంత్రి దేవినేని ఉమ అరెస్ట్

## మైలవరం మార్కెట్ యాడ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత





తడిసి రంగు మారిన ధాన్యాన్ని, మొక్కజొన్నను కొనాలని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎన్టీఆర్ జిల్లా మైలవరం జాతీయ రహదారిపై రాస్తా రోకో చేస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమ మహేశ్వర రావుని పోలీసులు అరెస్టు చేశారు. టీడిపి శ్రేణులు పోలీసులను అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది.

అంతకు ముందు ఉమా రైతులతో కలిసి జాతీయ రహదారి (మైలవరం - చత్తీస్ గడ్) మొక్కజొన్న ధాన్యం పారబోసి రాస్తా రోకో చేశారు.

దేవినేని ఉమాను పోలీసులు అరెస్టు చేసి మైలవరం స్టేషన్ కు తరలించారు.

## మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### సత్తెనపల్లి టీడీపీ నాయకుడు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు



అకాల వర్షాలతో నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ నాయకుడు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం సత్తెనపల్లి రూరల్ మండలం, భట్లూరు గ్రామంలో పర్యటించిన ఆయన అకాల వర్షాలతో దెబ్బతిన్న మిర్చి కల్లాలను పరిశీలించారు. చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. అధికారులు గాని, మంత్రులు గాని కనీసం సమీక్షించిన పాపాన పోలేదన్నారు. పంట నష్ట వివరాలను నమోదు చేసి రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మండల పార్టీ ప్రెసిడెంట్ ఆళ్ల అమరేశ్వరరావు, మందడి కాళీప్రసాద్, పచ్చ సుదీర్, గన్నమనేని శ్రీనివాసరావు, పోపూరి యతిష్, నెల్లూరి వీరయ్య, మందడపు చంద్రయ్య, ఈదర రామారావు, నెల్లూరి శ్రీనివాసరావు, శాఖమూరి నరేష్, జవాజి రమణ, కొల్ల నరేష్, పొన్నూరి సుబ్బారావు, తెలుగుయువత నాయకులు గంగరాం, నారాయణ, నాగం కార్తిక్, గ్రామ రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతకి ఆదర్శం డాక్టర్ కోడెల

### – టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి



నేడు రాజకీయాల్లోకి వస్తున్న ఎంతో మంది యువతకు స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆదర్శనీయులని కడప పులివెందులకు చెందిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కుమారుడు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ కోడెల 75వ జయంతి సందర్భంగా ఆయన కుమారుడు యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ను టిఎన్ఎస్ఎఫ నాయకులు భూమిరెడ్డి సాయి శ్రీనివాస రెడ్డి టిఎన్ఎస్ఎఫ కార్యకర్తలతో కలిసి బుధవారం తమ అభిమాన నాయకుడిని మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ను సత్కరించి తమ వంటి ఎంతోమంది యువతకు డాక్టర్ కోడెల కుటుంబం ఆదర్శంగా నిలిచిందన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

32 మంది ప్రజల బలిదానాలతో ఏర్పడిన స్టీల్ ప్లాంట్‌కు ఆది నుండి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో ఉంది. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి కేంద్రం ప్రయత్నిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణం.
- గన్ని వీరాంజనేయులు, ఏలూరు జిల్లా అధ్యక్షులు



# నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్

## టీడీపీ నేతల పాదయాత్ర



నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అకాల వర్షాలతో నష్ట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం గోపాలపురం నియోజకవర్గ టిడిపి నాయకులు చేపట్టిన పాదయాత్రకు రాజమహేంద్ర వరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నేతలు మాజీ మంత్రి కె.ఎస్ జవహర్, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షులు మార్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితర సీనియర్ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులను అడిగి వివరాలు సేకరించారు. రైతులను ఆదుకోవడంలో జగన్ విఫలమయ్యారని, రైతులను పరామర్శించే తీరిక కూడా సీఎంకు లేదా? అని టీడీపీ నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వరి, మొక్కజొన్న రైతులకు ఎకరాకు రూ.30 వేలు చొప్పున, మిర్చి, అరటి, మామిడి రైతులకు ఎకరాకు రూ.50 వేలు చొప్పున తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, రైతులకు తగినన్ని నాణ్యమైన గోనె సంచులు సరఫరా చేయాలని కోరారు. నేటి నుంచి రెండు రోజుల పాటు ముంపు ప్రాంతాల్లో అధినేత చంద్రబాబునాయుడు పర్యటించనున్నారని నేతలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అల్లాడ సోంబాబు, పెచ్చెట్టి విజయలక్ష్మి,చిల్లా జగదీశ్వరి, అనురాజేశ్వరి, నల్లా స్వామి,మట్టా మహాలక్ష్మి, ప్రభాకర్,తిక్కరెడ్డి నేతాజీ,భాస్కర్ల రామకృష్ణ,ఆశెట్టి ఆదిబాబు,బత్తుల ప్రసాద్,అధికార బాబ్జి,యాళ్ల జగ్గారావు,అబ్బాయి వెంకన్న,వంటెద్దు బాబు,వెలిగట, తిక్కరెడ్డి త్రినాద్,పట్నాల రమణ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో అభివృద్ధి కుంటిపడింది : మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల



అమలాపురం టౌన్ 27వ వార్డులో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు పాల్గొన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన వలన ప్రజలందరూ చూస్తున్నారని, పెరిగిన ధరల వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి అనేది కుంటి పడిందని, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచారు.

## తడిసిన ధాన్యాన్ని, మెక్కజొన్నని ప్రభుత్వం కొని ఆదుకోవాలి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం చిట్యాలలో గోపాలపురం ఇంచార్జ్ మద్దిపాటి వెంకటరాజు గారు తలపెట్టిన రైతుగళం పాదయాత్ర లో పాల్గొన్న రాష్ట్ర తెలుగు రైతు స్టీరింగ్ కమిటీ సభ్యులు అనంతరం అకాల వర్షాలకు కల్లాల్లో తడిసిపోయిన మొక్కజొన్న రసులను మొక్క మొలిచిన ధాన్యాన్ని పరిశీలించారు. తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, అనపర్తి మాజీ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు జవహర్ ,తెలుగు రైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొంతు శివసాంబిరెడ్డి గారు,రైతు నాయకులు, తదితరులు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఆరుగాలం కష్టపడి తమకు శక్తికి మించి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిచిపోయి రంగు మారిపోతుంటే ప్రభుత్వం ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతును అన్యాయం చేస్తుందని ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం రైతు దగ్గర తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతును ఆదుకునీ రైతుకు నష్టపరిహారం కూడా ఇప్పించాలని రాష్ట్ర తెలుగు రైతు స్టీరింగ్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం బూలవారిపేటలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 132వ జయంత కార్యక్రమంనకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ దాట్ల బుచ్చిబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.



ఉంగుటూరు మండలం కాగు పాడు వెళ్లే రహదారిలో కురుస్తున్న వర్షాలకు తడిసి మొక్క వచ్చిన ధాన్యం రాశులను పరిశీలించి రైతులసమస్యలు తెలుసుకుంటున్న ఏలురు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. ఈ సంధర్భంగా గన్ని మాట్లాడుతూ తడిచి మొక్క వచ్చిన ధాన్యాన్ని మద్దతు ధరకు వెంటనే కొనాలని డిమండ్ చేశారు.

### ఆదిరెడ్డి భవానికి పీతల సుజాత పరామర్శ



ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానిని మాజీమంత్రి పీతల సుజాత తదితరులు పరామర్శించారు. భవాని భర్త, టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ను అక్రమంగా అరెస్టు చేసిన విషయం విదితమే.

## విశాఖ ఉక్కుపై అంతులేని నిర్లక్ష్యం : టిడిపి నేతల నిరసన




విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ పోరాట కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌లో విశాఖ ఉక్కు పరిశ్రమ పోరాట కమిటీ, సిఐటియు ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని గత 810 రోజులుగా పోరాటం చేస్తున్న కార్మికులకు మద్దతుగా హనుమాన్ జంక్షన్‌లోని నాలుగురోడ్లలో ప్రదర్శన నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘాల సమన్వయ సమితి నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి 16,500 మంది రైతులు 26,000 ఎకరాలను త్యాగం చేశారని, దీని విలువ 3 లక్షల కోట్ల ఆస్తి అని కానీ కేవలం రూ.30,000 కోట్ల బుక్ వ్యాల్యూ చూపించి అమ్మాలని చూడటం దారుణమన్నారు. 2022 వరకు స్టీల్ ప్లాంట్ రూ.950 కోట్ల రూపాయల లాభాలను అర్జిస్తూ వచ్చిందని, ఈ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం సొంత గనులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయకుండా ప్రైవేట్ వ్యక్తుల నుంచి టెండర్లు పిలవటం దారుణమన్నారు.

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి



తెలుగు వారి ఆరాధ్య దైవం తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహాను బావుడు అన్న నందమూరి తారక రామారావు గారి శతజయంతి ఉత్సవాలలో భాగంగా కాకినాడ జిల్లాలో కాకినాడ రూరల్ గ్రామంమైన అచ్చంపేట లో గల నన్నయ్య విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలన్ని జరుపుకున్నట్టు టిడిపి పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట విఖ్యాత, నట సార్వభౌముడు, తెలుగు వారి ముద్దు బిడ్డ, తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలు, ప్రపంచ వ్యాప్తంగా తెలిసే విధంగా చేసి, తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలో నే అధికారం లోకి తెచ్చి తనదైన శైలిలో తన కంటూ ఒక ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ ను తలుచుకొంటూ, ఆయన రాజకీయంలో తీసుకువచ్చిన మార్పులు నేటి తరం యువత కు తెలిసే విధంగా ఉండాలని ఉద్దేశంతో ఈ శతజయంతి ఉత్సవాలు ఏర్పాటు చేసినట్లు నవీన్ తెలిపారు. ఉత్సవాలు ప్రారంభానికి ముందు అన్న ఎన్టీఆర్ వంద సంవత్సరాల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సభను ప్రారంభిస్తారని ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఆయన అభిమానులు, యువతీ, యువకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఉత్సవాల అనంతరం వచ్చిన ప్రతి ఒక్కరికీ విందు ఏర్పాటు చేయడం జరిగిందని నవీన్ తెలియజేశారు..

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఎటువంటి ఆదరణ లేనివారిని ప్రభుత్వం ఆదుకోవాలనేగానీ, వింత కారణాలు చెప్పి పెన్షన్లను రద్దు చేయడం దారుణం. విజయవాడ నగరంలోనే రూ.6 వేలకు పైగా పెన్షన్లు రద్దు చేసి పెన్షన్‌దారుల ఉసురు కట్టుకుంటున్నారు.

– గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే



## దేవదత్ గృహ నిర్బంధం



విశాఖ ఉక్కుకు మద్దతుగా బుధవారం పట్టణంలో చేస్తున్న నిరసన ప్రదర్శనకు సంఘీభావం తెలపటానికి వెళ్తున్న తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి శావల దేవదత్‌ను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పేరుతో, పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వం ధర్నాను ఆపడం, ప్రతిపక్షాలను ముందస్తు అరెస్టులు చేయడం దుర్మార్గమని అన్నారు. ఎంపీలను గెలిపిస్తే, కేంద్రం మెడలు వంచుతానన్న జగన్, తన మీద వున్న కేసులకు భయపడి, 23 వైసీపీ ఎంపీలు వున్నా విశాఖ ఉక్కు గురుంచి కేంద్రాన్ని నిలదీసి అడగడం లేదన్నారు.



## పెడనలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

పెడన మున్సిపాలిటీలోని 13 వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు, గ్రామ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ అస్తవ్యస్త పరిపాలనను వివరించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాజధాని అమరావతి, రైతుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందని, రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు.



## ప్రజల ఇబ్బందులు పట్టించుకోరా?

కంచికచర్ల బస్టాండ్ సెంటర్ నుండి భావన థియేటర్ వరకు వర్షపునీటితో చెరువును తలపిస్తున్న రహదారి వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, వాహనదారుల ఇబ్బందులు ఈ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి పట్టవా అంటూ తెదేపా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేకి, ఎమ్మెల్సీకి వాహనదారులు ఇబ్బందులు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ముందు చూపులేని నాయకత్వం ఉండటం ఈ నియోజకవర్గ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ఇప్పటికైనా మేల్కొని ఆ రహదారిని వారంలో బాగు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీయే ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని తెలియజేశారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# జగన్‌కు సిగ్గుండాలి!

**మాజీ మంత్రి దేవినేని ఉమా మండిపాటు**



'పక్క రాష్ట్రం వాళ్లు మేము విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ కాపాడతాం, పోలవరం ప్రాజెక్టు కడతాం.. అని మాట్లాడుతుంటే జగన్మోహన్‌రెడ్డి మూసుకుని కూర్చున్నాడు ..సిగ్గుండాలి..!' అంటూ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాల రాస్తారోకోకు పిలుపునివ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష, ట్రేడ్ యూనియన్ నాయకులను హౌస్ అరెస్టులు చేసారు. ఈ క్రమంలో గొల్లపూడిలోని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేసారు. దీంతో ఇంటిముందే పార్టీ శ్రేణులతో కలసి ఉమా నిరసన చేపట్టారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పెద్దఎత్తున నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖస్టీల్‌కు కష్టమొస్తే.. జగన్ అమ్మకానికి సహకరిస్తూ, కొనేవాళ్లతో లంచ్, డిన్నర్ మీటింగ్లు పెట్టుకుంటున్నాడని, 903 రోజులుగా కార్మికులు పోరాటం చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ ఉక్కు అమ్మకానికి సహకరిస్తున్నాడని, విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని పెద్దపెద్ద ప్రైవేటు కంపెనీలకు అమ్మేస్తే .. ఆ దందాలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాటాలు పెట్టుకుని సహకరిస్తున్నాడని అన్నారు. ఆయనతో పాటు స్థానిక టిడిపి నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## టిడిపి హయాంలోనే నరసరావుపేట అభివృద్ధి

**ఎమ్మెల్యే గోపిరెడ్డికి చదలవాడ సెల్ఫీ చాలెంజ్**



నరసరావుపేటలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధికి చిహ్నాలుగా ఉన్న భవనాల వద్ద ఫోటోలు దిగి వైసీపీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు సెల్ఫీ చాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో హాస్పిటల్ దగ్గర నుంచి స్మశాన వాటికల వరకు ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించామని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక వాటికి బులుగు రంగులు వేసి వేల కోట్లు కొట్టేసారు తప్ప ఒక అభివృద్ధి కార్యక్రమం చేయలేదని మండిపడ్డారు. నరసరావుపేట పట్టణ జనాభా త్రాగు నీటి అవసరాలు తీర్చేందుకు టీడీపీ హయాంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఇంటింటికి కొలాయితో తాగునీరు అందించరన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభా త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొత్తగా ఎన్ని పైపులు ఏర్పాటు చేసి ఎన్ని ఇళ్లకు మంచినీటి సౌకర్యం కల్పించారో చెప్పే దమ్ముందా అని ఎమ్మెల్యేని నిలదీశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కట్టిన భవనాలకు రంగులువేసి బిల్లులు మార్చడం తప్ప నరసరావుపేట అభివృద్ధికి ఏం చేశారో చెప్పే దమ్ముందా అని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి సెల్ఫీ చాలెంజ్ చేశారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఏ ప్రభుత్వం అభివృద్ధి జరిగిందో ఎవరినడిగినా చెప్తారన్నారు.

## జగన్ రద్దు చేసిన పెన్షన్లను తెదేపా రాగానే ఇస్తాం : గద్దె



2019లో తనకు ఓటు వేసి గెలిపిస్తే రూ.3 వేలు పెన్షన్ చేస్తానని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక రూ.3 వేలకు పెంచకపోగా వేలాది మంది పెన్షన్లను రద్దు చేశారని, జగన్ రద్దు చేసిన పెన్షన్లను 2024లో తెదేపా అధికారంలోకి రాగానే తిరిగి ఇస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. నగరంలోని 6వ డివిజన్లో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'లో బుధవారం ఆయన పాల్గొన్నారు. గులాంమొహిద్దీన్ నగర్ కొండ ప్రాంతానికి చెందిన రెండు చేతులులేని కొయ్యాన సూర్యనారాయణ ఎమ్మెల్యేకు తన గోడు వెలిబుచ్చాడు. తెదేపా ప్రభుత్వంలో పెన్షన్ వచ్చేదని, జగన్ ప్రభుత్వంలో తన పెన్షన్ రద్దు చేశారని ఆవేదన చెందాడు. దీంతో ప్రభుత్వం పెన్షన్ ఇచ్చే వరకు తన సొంత నిధులతో ప్రతి నెలా రూ.3 వేలు పెన్షన్ ఇస్తానని గద్దె రామమోహన్ హామీ ఇచ్చి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు పడాల గంగాధర్, గద్దె రమేష్, పేరేపి ఈశ్వర్ పల్లెపు కొండా, ఉప్పు శివకాంత్, బత్తుల దుర్గారావు, పడాల వాసు తదితరులు ఉన్నారు.

## 'వసంత' నోరు అదుపులో పెట్టుకో!

**కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ల ధ్వజం**



మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌పై కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. అమావాస్యకి పున్నమికి వచ్చి తప్పుడు ఆరోపణలతో కాలం వెళ్లబుచ్చాలనుకుంటే కుదరదని హెచ్చరించారు. 'కొండపల్లి ఫారెస్ట్‌లో అక్రమ తవ్వకాలు జరిపింది ఎవరు? వాహనాలు ఎవరివి సీజ్ అయ్యాయి? అధికారులు ఎందుకు సస్పెండ్ అయ్యారు?. ఇబ్రహీంపట్నంలో, షాబాద్ జక్కంపూడి కొండలు తవ్వేసింది ఎవరు? మైలవరం నియోజకవర్గంలో 500 కోట్ల మాఫియా చేశారు?' అని ప్రశ్నించారు. దేవినేని కుటుంబం గురించి మాట్లాడే అర్హత వసంతకు, వైసిపి నేతలకు లేదని, మూడు పార్టీలు మారిన వ్యక్తి వచ్చే ఎన్నికల్లో సీటు లేకపోయేసరికి ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారు. 'చరిత్ర కలిగిన దేవినేని ఉమామహేశ్వరరావు గురించి మాట్లాడతావా? నోరు అదుపులో పెట్టుకో!. సమావేశంలో కూర్చునే అర్హత నీకు లేదు' అని మండిపడ్డారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

అకాల వర్షాలతో ఒక్కో రైతు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.లక్ష వరకు నష్టపోయారు. పంట నష్టం అంచనాలు రూపొందించి తక్షణమే పరిహారం అందించాలి. రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.
- మన్నవ మోహన్‌కృష్ణ, టిడిపి నేత



# రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం విఫలం : ప్రత్తిపాటి



నాదెండ్ల మండలంలోని, ఇర్లపాడు గ్రామం మరియు చిలకలూరిపేట రూరల్ మండలలోని గంగన్నపాలెం గ్రామంలోని మిర్చి, మొక్కజొన్న పంట పొలాలను మాజీ మంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. ప్రత్తిపాటి, రైతులతో మాట్లాడి నష్టపోయిన పంట వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతాంగం పంట తీవ్రంగా నష్టపోయింది. పంట నష్టపరిహారం చెల్లించాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు రైతులను పలకరించిన పాపాన పోలేదు? ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, శాసనసభ్యులు కానీ, ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని భరోసానిస్తూ వారికి నష్టపరిహారం చెల్లిస్తున్నా, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం కనీసం పంట నష్టపరిహార అంచనాలు తయారు చేయకపోగా గడచిన రెండు సంవత్సరాలు కాలంగా పంట నష్టపోయిన రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందలేదు అకాల వర్షాలతో మిర్చి పంట తడిచిపోయి దిగుబడులు పడిపోయి ఎకరాకు 20 క్వింటాలు రావలసిన మిర్చి దిగుబడులు పడిపోవడమే కాకుండా క్వింటా 20,000 అమ్మాల్సిన మిర్చి రకాలు 8,000 రూపాయలకే అమ్ముకోవాల్సిన దుస్థితిలో రైతులు ఉన్నారు. ఇలాంటి దుస్థితిలో ఉన్న రైతన్నను ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యం. దీనిపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి వెంటనే మొక్కజొన్న రైతులకు మద్దతు ధరతో ప్రభుత్వం నుండి కొనుగోలు చేయాలి. పంట నష్టపోయిన మిర్చి, మొక్కజొన్న రైతాంగాన్ని ఆదుకొని వారికి పంట నష్టపరిహారాన్ని చెల్లించడంతోపాటు వారి వద్ద ఉన్న పంటను కేంద్రాల ద్వారా మద్దతు ధరలతో పంటను కొనుగోలు చేసి వారికి వెంటనే డబ్బులు చెల్లించాలి. పంట నష్టపోయిన రైతాంగం కళ్ల నీళ్ల పర్యంతం అవుతున్నారు. రైతు కంట కన్నీరు ఈ రాష్ట్రానికి మంచిది కాదు. కాబట్టి పంట నష్టపోయిన రైతాంగని ఈ ప్రభుత్వం వెంటనే ఆదుకొని వారికి పంట నష్టపరిహారం చెల్లించడంతోపాటు వారి వద్ద ఉన్న పంటను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసారు.





తెనాలి మండలం బుర్రిపాలెం, కొల్లిపరమండలం దావులూరు గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించి రైతులను అడిగి పంట నష్టాన్ని తెలుసుకుంటున్న మాజీ మంత్రి, ఆలపాటి రాజేంద్రప్రసాద్.

## రజనీకాంత్‌పై విమర్శలు చేయడంలో చూపించే శ్రద్ధ రైతులపై చూపించకపోవడం దారుణం : గురుమూర్తి



రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తున్నట్లు. గత వారం రోజులు గా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు పండించిన పంటలు నీటమునిగి దిక్కుతో చని స్థితిలో ఉంటే. జిల్లా మంత్రి జోగి రమేష్ ఇతర మంత్రులు రైతు సమస్యలను గాలికి వదిలేసి తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌ని తిట్టే పనిలో ఉన్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మండిపడ్డారు. తోట్ల వల్లూరులో మొక్కజొన్న రైతులను పరామర్శించి, విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అకాల వర్షాల గురించి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం వలన తోట్లవల్లూరు మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని. పసుపు, మొక్కజొన్న, మిర్చి పంటలు నీటమునగగా బొప్పాయి, అరటి ఈదురు గాలులకు పడిపోయి రైతులు నష్టపోయారని అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంటలకు గిట్టుబాటుధర కల్పించకపోవడం, సకాలంలో పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతోనే రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో రైతులకు సబ్సిడీపై టార్పాలిన్ పట్టాలు అందించడం జరిగిందని, వైసీపీ అధికారంలోకి వచ్చాక ఉన్న సబ్సిడీని రద్దు చేసిందన్నారు. టీడీపీ హయాంలో రంగుమారిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడంతో పాటు గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని, లేని పక్షంలో రైతు భరోసా కేంద్రాలను ముట్టడిస్తామని గురుమూర్తి హెచ్చరించారు.

## ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్ : బొల్లినేని వెంకట రామారావు



ఒక్క ఛాన్స్ ఇస్తే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఎలా నాశనం చేశాడో ప్రజలు గమనించాలని ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మరియు మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు అన్నారు. వింజమూరు మండలం ఊటుకూరు గ్రామంలో. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని బుధవారం ఉదయం నిర్వహించారు. పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ ధరలు చార్జీలు, విపరీతంగా పెరిగిపోయి ప్రజలు బాధలు పడుతున్నారని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు. మరోసారి మోసం చేసేందుకు వైసీపీ నేతలు గడపగడపకు వస్తున్నారని, సమస్యలపై వారిని నిలదీయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేందుకు సహకరించాలని కోరారు. చివరగా గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.

## జలధార పేరుతో తాగునీటిని సరఫరా



మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామానికి చివరన ఉన్న శివాలయం వీధికి గత నెల రోజులుగా తాగునీరు సరిగ్గా అందకపోవడంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ జలధార పేరుతో తాగునీటిని ట్యాంకర్ ద్వారా సరఫరా చేయిస్తున్నారు. గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ చిన్నది కావడంతో చివరన ఉన్న శివాలయం వీధికి సరిగ్గా తాగునీరు అందటం లేదని పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న నారా లోకేష్ నెల రోజులుగా నిత్యం ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేయిస్తున్నారు. వాటర్ ట్యాంకర్‌ను పంపి నెల రోజులుగా నీటిని సరఫరా చేస్తున్న నారా లోకేష్‌కు ఆత్మకూరు గ్రామ నివాసితులు ధన్యవాదములు తెలిపారు.

## నష్టపోయిన రైతును ప్రభుత్వమే ఆదుకోవాలి : మన్నవ



అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకో వాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్య దర్శి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు. అన్నదాతలను పట్టించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ బుధవారం ఒక పత్రి కా ప్రకటన విడుదల చేశారు. ఎడతెరపిలేని వానలతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా రని, గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఆరుగాలం శ్రమించి పండిం చిన పంట నేలపాలై అన్నదాతలు లబోదిబోమంటున్నా... ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లైనా లేకపోవడం బాధాకరమన్నారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా మిరప, మొక్కజొన్న, వరి, పసుపు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, అయినా క్షేత్రస్థాయిలో ముఖ్యమంత్రి గాని, మంత్రులు గాని రైతుల్ని కనీసం పరామర్శించిన దాఖలాలు లేకపోవడం దారుణమన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/

# రాయలసీమ



> ఎన్నిసార్లు అరిగి పోయిన రికార్డ్ వేస్తావ్. ధైర్యం ఉంటే భూ అక్రమాలపై ఏ విచారణైనా చేయించు. దానికి మేము సహకరిస్తాం.. మా ప్రమేయం ఉంటే దేనికైనా సిద్ధం.
>
> – ఆర్ జితేంద్ర గౌడ్, మాజీ ఎమ్మెల్యే

## భూఅక్రమాలు జరిగి ఉంటే విచారణ చేయించు : మాజీ మంత్రి పరిటాల సునీత

ఎన్నిసార్లు చెప్పిందే చెబుతావ్. ప్రభుత్వం మీది. అధికారులు మీ చేతుల్లో ఉన్నారు. భూ అక్రమాలు జరిగి ఉంటే విచారణ చేయించు అంటూ మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై ఫైర్ అయ్యారు. అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి, కురుగుంట, రాచానపల్లి, సోములదొడ్డి, ఇటుకలపల్లి, అక్కంపల్లి, కొడిమి పొలాల్లోని సర్వే నంబర్లలో టీడీపీ హయంలో వేలాది మందికి ఫేక్ పట్టాలిచ్చారని ఆరోపిస్తున్నారు. ఇదే అంశం మీద త్వరితగతిన విజిలెన్స్ అధికారులతో విచారణ చేయించాలని జిల్లా కలెక్టర్ ను కలసి ఫిర్యాదు చేశారు. సీఎం జగన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు చెప్పుకుంటున్నారు.




అయితే దీనిపై మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి వచ్చి ఫేక్ పట్టాలిచ్చాము.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు



ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి మండలం, ఓబుళయా వల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వ హిస్తున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కి చెందిన 10 కుటుంబ లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ లో చేరిన వారు చంద్రశేఖర్ వై. వెంకటయ్య ఆర్. పి రంగయ్య, వై పాపారాయుడు, పి మధు, ఆర్ రంగయ్య, ఆర్ హరి వారి అనుచరులు. పార్టీ లో చేరినవారు రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని శ్రీకాళహస్తి అభివృద్ధి బొజ్జల కుటుంబ తోనే సాధ్యం అని తెలిపారు. పూలవర్షం, హారతులతో స్వాగతం పలికిన ఓబుళయపల్లి గ్రామస్థులు. ప్రతి ఇంట్లో శాలువాతో యువకులు సన్మానించారు. గోపాలన్న చేసిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వం లో చేసిన అభివృద్ధి ఏమి లేదని గ్రామస్తులు తెలిపారు. రాబోయే ప్రభుత్వం తెలుగుదేశం అని ప్రతి సమస్య తీరుస్తామన్నా సుధీర్ రెడ్డి అన్నారు. సెల్ఫీ వీడియో ద్వారా పలు సమస్యలను ఈ ప్రభుత్వం దృష్టికి సుధీర్ రెడ్డి తీసుకొచ్చారు.

### ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో
## 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం'





ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి మైదుకూరు రోడ్డు కొత్త బస్టాండు వద్ద నుండి షాపింగ్ కాంప్లెక్స్‌లో తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా. జి. వి ప్రవీణ్ కుమార్ రెడ్డి వివరించారు.
ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, 9వ వార్డు కరీముల్లా, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, మేరువా మూర్తి ,పెన్నా నగర్ మజీద్ , గోపవరం గౌస్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష, శివ, పగిడాల కన్నయ్య, మహేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు సెల్ఫీ ఛాలెంజ్



తురకలాపట్నం గ్రామం వద్ద సబ్ స్టేషన్ ఏర్పాటు చేసిన ఘనత బి.కె పార్థసారథి గారికే దక్కుతుందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. తురకలాపట్నం గ్రామస్థులు, రైతుల కోరిక మేరకు, పార్థసారథి హయంలోనే ఇక్కడ రైతులకు విద్యుత్ కష్టాలు తీర్చడం కోసం సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు అవసరమైన భూమిని టీడీపి సీనియర్ నాయకులు చాకలి శ్రీనివాసులు మరియు పి.బి ఆనంద రెడ్డి గొప్ప మనసుతో ఉచితంగా దానం చేయడం జరిగిందని నాయకులు తెలిపారు. వైసీపీ నాయకులకు చిత్త శుద్ధి వుంటే వారు చేసిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ చాకలి శ్రీనివాసులు, మాజీ డీలర్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, బూత్ కమిటీ మెంబర్ నాగభూషణ,హరికృష్ణ, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

## 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి',రచ్చబండ కార్యక్రమం



సత్యవేడునియోజకవర్గం,నారాయణవనం మండలం, పాలమంగళం గ్రామంలో, క్లస్టర్ ఇన్‌చార్జి పి గిరిబాబా అధ్యక్షతన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమం జరిగింది,కార్యక్రమంలో పనబాక లక్ష్మి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నర్సింహ యాదవ్ సత్యవేడు నియోజ కవర్గ ఇంఛార్జ్ హెలెన్ హేమలత సత్యవేడు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే హేమలత, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేకత వివరిస్తున్న పార్థసారథి







సత్యసాయి జిల్లా, పెనుకొండ నిజయోజకవర్గం పెనుకొడ మండలం క్లస్టర్7 గుట్టురు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బి కె పార్థసారథి ఆదేశాలమేరకు గుట్టురు మాజీ సర్పంచ్ కె సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ఇదేంకర్మ ప్రోగ్రాం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేకత గురించి వివరిస్తూ 9261292612 నెంబర్ కి మిస్డ్ కాల్ చేపిస్తూ వారి అభిప్రాయాలు సేకరిస్తూ తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలొ యూని ట్ ఇంచార్జ్ బోయ అదిశేషు, మండల ఉపాధ్యక్షు లు బోయ నాగ రాజు, డి కె నాగప్ప . టీడీపీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం 45వ డివిజన్ అయ్యప్ప కాలనీ వినాయకుడి గుడి దగ్గర నుండి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్స్ ఇంచార్జి ముని శేఖర్ రాయల్ యూనిట్ ఇంచార్జి మధు సుధన్, సుజాతమ్మ,నాగరాజు, రవి, వార్డునాయకులు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంటలు పూర్తిగా దెబ్బతినడం చూసి నా మనసు కలిచివేసింది. రాష్ట్రప్రభుత్వం ఇప్పుడైనా మొద్దు నిద్ర వీడి రైతులను ఆదుకోవాలి. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతే సిఎం జగన్‌కి కనీసం సమీక్ష చేసే తీరిక లేదు. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# టిడిపి మినీ మహానాడును విజయవంతం చేయాలి

డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఈనెల 5వ తేదీన జరగనున్న తెలుగుదేశం పార్టీ జిల్లా మినీ మహానాడును విజయవంతం చేయాలని కొత్తపేట మండలం తెలుగుదేశం పార్టీ సమావేశం విజ్ఞప్తి చేసింది. మండల టీడీపి సమావేశం బుధవారం అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర టీడీపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మినీ మహానాడుకు అధిక సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు కొత్తపేట కాపు కళ్యాణ మండపం నుండి ర్యాలీగా బయలుదేరి మోడేకుర్రు మీదుగా అమలాపురం కాపు కళ్యాణ మండపం వద్దకు చేరుకోవాలని కోరారు. మండల ప్రతిపక్ష నాయకుడు



రెడ్డి శ్రీనివాస్, మాజీ జడ్పీటిసి ధరణాల రామకృష్ణ, జిల్లా మీడియా కార్యదర్శి బండారు సత్తిబాబు, పార్లమెంటు గౌడ సంఘం అధ్యక్షుడు మిద్దె ఆదినారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బూసి భాస్కర్ రావు, క్లస్టర్ ఇంచార్జిలు పల్లి ఏసు, చవల జగన్నాథం, నల్ల రమణ, సాదే శ్రీనివాస్, బయ్యే రాంబాబు, ముత్యాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా రవీంద్ర నాయుడు



టీడీపీ తిరుపతి పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శిగా పిచ్చాటూరు మండలం వేలూరుకు చెందిన రవీంద్ర నాయుడుని నియమించినట్లు జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహయాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రవీంద్ర నాయుడు మాట్లాడుతూ పార్టీ గుర్తించి ఈ పదవి ఇచ్చిన చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, అచ్చెన్నాయుడు, జిల్లా అధ్యక్షులు నరసింహా యాదవ్, రమేష్ నాయుడు, మాధవుల నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గోపుర ప్రతిష్ఠ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్



ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణం నల్లబండబజారులోని జంగాల కాలనీలో బుధవారం పట్టాభి రామస్వామి ఆలయ గోపుర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి గారిని ఆలయ కమిటీ సభ్యులు పూలమాల శాలువా వేసి ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీ అధ్యక్షుల ఎంపిక



కడప జిల్లా సిద్ధవటం మండలం మాధవరం మేజర్ గ్రామపంచాయతీలో బుధవారం సాయంత్రం ఐదు గంటలకు డాక్టర్ వీరభద్రయ్య హాస్పిటల్ ప్రాంగణంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జ్ దశరథ నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ నాయుడు హాజరయ్యారు. ఈ సమావేశానికి మండల పరిధిలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయానికి దశదిశలు నిర్దేశించారు. 2024 ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

## రాష్ట్రం బాగు పడాలంటే వైసిపి గద్దె దిగాలి



రాష్ట్రం బాగుపడాలంటే వైసిపీ ప్రభుత్వం గద్దె దిగాలని టిడిపి నేతలు పేర్కొన్నారు. నాగాయలంక మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్‌లో జగనాసుర అవినీతి, నేర రాక్షసుని చిత్రాలను చించివేసే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రాష్ట్రంలో జగనాసుర దుష్ట పరిపాలనకు అంతం పలకాలని, సమస్యలు అన్ని పరిష్కారం చేసి రాష్ట్రం అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం




ఈ నెల 4 వ తేదీన పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం రేమడురు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నార లోకేష్ పాదయాత్ర ప్రవేశిస్తున్న సందర్భంగా మండల కేంద్రం గడివేములలోని టీడీపీ కార్యాలయులయంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన నాయకులకు కార్యకర్తలకు యువ గళం పాదయాత్ర గురించి దిశా నిర్దేశం చేశారు. నారా లోకేష్ పాదయాత్రకు మండలం నుండి ప్రతి గ్రామం నుండి భారీగా ప్రజలు తరలి వచ్చి యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని గౌరు వెంకటరెడ్డి పిలుపు నిచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకుడు బిడుదురి సీతారామిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, పంట రామచంద్ర రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా మహిళా అధికార ప్రతినిధి సుభద్రమ్మ, రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరి లక్ష్మి దేవమ్మ, కత్తి శివారెడ్డి, నారాయణ రెడ్డి, మైనారిటీ సెల్ సెక్రెటరీ ఎస్ ఏ ఫరూక్, జయప్రకాశ్ రెడ్డి, కంది నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దామోదరం నాగ శేషులు, రాచమళ్ళ శ్రీనివాసులు, బిటీడీపి నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ బీబీన్ రాజు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం



## నిరుపేదలకు వేధింపులు

సీఎం జగన్ ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ఇళ్ల పథకం నీరు గారిపోతోంది. ఈ పథకాన్ని ఎలాగైనా పూర్తి చేయాలని మొండి పట్టుదలతో ఉన్న వైసిపి సర్కార్ లబ్ధిదారులను రకరకాలుగా ఇబ్బందులు పెడుతుంది. అందుకోసం వారిపై అనేక రకాలుగా ఒత్తిళ్లు తెస్తున్నది. ఎన్ని చెప్పినా లబ్ధిదారులు ముందుకు రాకపోవడంతో లాభం లేదనుకొని వైసీపీ సర్కార్ బెదిరింపులకు దిగుతోంది. అయినా ఎవరు కట్టుకోవడానికి ఇళ్లు కట్టుకోవడానికి ముందుకు రాకపోవడంతో ప్రభుత్వం మరొక దురాలోచనకు తెరతీసింది. ఇళ్లు కట్టుకోవడానికి సుముఖ చూపని నిరుపేదల పెన్షన్లు కట్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్టుంది. ఒకటో తేదీన చాలా మందికి పెన్షన్లు అందడం లేదు. ఈ విషయం తెలియని లబ్ధిదారులు అరుగుల మీద కూర్చొని పెన్షన్ల కోసం నిరీక్షిస్తున్నారు. సాయంత్రానికి సచివాలయానికి వెళ్లి ఆరాతీస్తే ఇల్లు కట్టుకోలేదని పెన్షన్ నిలిపివేశారన్న విషయం తెలిసి అవాక్కవుతున్నారు. సెంటున్నర స్థలంలో ప్రభుత్వ నిబంధన ప్రకారం స్థలంలో ఇల్లు ఎలా కట్టుకోవాలో వారికి అర్థం కావడం లేదు. ఇంటి నిర్మాణానికి, పెన్షన్ కు లింకు పెట్టడం ఏమాత్రం న్యాయం కాదంటూ సచివాలయం సిబ్బందితో మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఇల్లు కట్టుకోకపోతే పట్టాలు తిరిగి ఇచ్చేయాలని సచివాలయ సిబ్బంది బెదిరింపులకు దిగడంతో వారు బిక్కముఖాలతో నిరుపేదలు వెను తిరుగుతున్నారు. ఇలా పేదలను వేధించడం దారుణమనే చెప్పాలి. నిర్మాణానికి రంజాన్లకు పెట్టిన విషయం తెలిసి రాష్ట్రం అంతట ఆందోళన వాతావరణం నెలకొంది. ప్రభుత్వమే ఇటువంటి నిర్ణయం తీసుకుందా లేదా అధికారులు ఇలా చేస్తున్నారా అన్నది తెలియక పేదలు అయోమయంలో పడిపోయారు. మరి అటువంటప్పుడు ప్రభుత్వం వైపు నుంచి వివరణ ఇచ్చి పేద ప్రజలకు ఉపశమనం కలిగేలాప్రభుత్వం ప్రకటన చేస్తే బాగుండేది. మరి ప్రభుత్వం మౌనంగా ఎందుకు ఉన్నదన్నది అర్థం కాని విషయం. ఇదిలా ఉంటే గడపగడపకు కార్యక్రమంలో భాగంగా తమ ఇళ్ల వద్దకు వస్తున్న ప్రజా ప్రతినిధులను నిలదీస్తున్నారు. ఇందుకు సామరస్యంగా సమాధానం చెప్పాల్సిన ప్రజాప్రతినిధులు ఇళ్ల స్థలాలు నచ్చకపోతే తిరిగి ఇచ్చేయండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కూడా ఏమాత్రం భయపడకుండా ఎదురు సమాధానం చెబుతున్నారు. తీసుకోండి మళ్ళీ ఓట్లు అడగటానికి వస్తారుగా అప్పుడు చెబుతామంటూ సమాధానం చెబుతున్నారు. ఈ సమాధానాలు ఎమ్మెల్యేలకు మైండ్ బ్లాంక్ అవుతున్నట్టు సమాచారం. అంతేకాదు వైసిపి నేతలు తమ అనుచ రగణానికి అనువుగా ఉన్న చోట్ల ఇచ్చి తమాకు ఎక్కడ మారుమూల ప్రాంతాల్లో కేటాయించారని కూడా లబ్ధిదారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలు సమాధానం చెప్పలేక ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. అక్కడక్కడ కడుతున్న ఇల్లు కూడా నాసిరకంగా ఉంటున్నాయని. పూర్తయిన ఇళ్లల్లో ఇప్పుడే పెచ్చు లూ డుతున్నాయన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైసీపీ సర్కార్ పై కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి కూడా ఎక్కువ కావడంతో వైసిపి సర్కార్ ఎనకాటంలో పడిందని ప్రభుత్వ పెద్దలే చెబుతుండడం గమనించదగ్గ విషయం.

## కాపుల ద్రోహి జగన్, కాపుల బాంధవుడు చంద్రబాబు: బోండా ఉమా

పదవులు, పరపతికోసం జగన్మోహన్ రెడ్డికి ఊడిగంచేస్తున్న అధికార పార్టీ కాపునేతలు, ఆ వర్గం మంత్రులు ఎవరైనా ఈ నాలుగేళ్లలో వైసీపీప్రభుత్వం కాపులసంక్షేమం, మేలుకోసం ఏం చేసిందో చెప్పాలని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడాతూ వైసీపీ కాపు నేతలు, ప్రభుత్వంలోని కాపు మంత్రులు పదవులు, పరపతికోసం కాపుల ఆత్మ గౌరవాన్ని, పౌరుషాన్ని జగన్‌కి తాకట్టుపెట్టారు. "మంత్రులు అంబటి రాంబాబు, కొట్టుసత్యనారాయణ, బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, దాడిశెట్టి రాజా, మాజీమంత్రి పేర్నినాని ఎవరైనా సరే మా జగన్ కాపుల కోసం ఇదిగో ఇదిచేశాడని చెప్పగలరా అని ప్రశ్నించారు. మీరంతా పదవులకోసం కాపుల ఆత్మగౌర వాన్ని, పౌరుషాన్ని జగన్మోహన్ రెడ్డికి తాకట్టుపెట్టి. ఆయనవద్ద పాలేర్లలా పాలెగాళ్లలా పని చేస్తున్నారు. అలాంటి మీరు కాపులకు ఏమీ చేయలేదని చంద్రబాబుని అనడం సిగ్గుచేటన్నారు. 2014లో చంద్రబాబు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయబట్టే, స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారి కాపులకు ప్రభుత్వం నుంచి ఒక రూపాయి రావడం జరిగిందన్నారు. అది నిజంకాదని వైసీపీ లోని కాపునేతలు, మంత్రులు చెప్పగలరా అని ప్రశ్నించారు. కొన్నివేలమంది కాపు యువతీ యువకులు విదేశాల్లో చదువుతున్నారంటే దానికి కారణం చంద్రబాబు కాపుల కోసం అమలు చేసిన విదేశీ విద్య పథకం కాదా అని ప్రశ్నిస్తున్నాం. తెలుగుదేశం ప్రభుత్వం కాపు కార్పొరేషన్ ద్వారా వేల కోట్లు కాపు వర్గ అభివృద్ధి కోసం వెచ్చించింది. కాపుల్లోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిరుణాలు అందించిన ఏకైక నాయకుడు చంద్రబాబు ఒక్కడే. కాపుయువతకు కార్లు అం దించాడు. ఇన్నిచేసిన చంద్రబాబుని పట్టుకొని కాపులకు ఆయనేం చేయలేదు అంటున్న అధికారపార్టీలోని కాపునేతలు నిజంగా సిగ్గుతో తలదించుకోవాలి. ముఖ్యమంత్రి అయిన వెంటనే కాపుకార్పొరేషన్ కు రూ.10వేల కోట్లు ఇస్తానన్న జగన్, 4ఏళ్లలో పది రూపాయలు కూడా ఇవ్వలేదు. దానిపై ఏనాడైనా వైసీపీ కాపు నేతలు, ప్రభుత్వంలోని కాపు మంత్రులు జగన్‌ని నిలదీశారా అని ప్రశ్నించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే, చంద్రబాబునాయుడి కంటే మిన్నగా కాపుకార్పొరేషన్‌కు రూ.10,000కోట్లు ఇస్తాను అన్న జగన్ ఈ నాలుగేళ్లలో కనీసం 10 రూపాయలు కూడా ఇవ్వలేదు. ఇది వాస్తవమోకాదో వైసీపీలోని కాపునేతలు, కాపు మంత్రులకు తెలియదా అని అన్నారు. ఏరుదాటాక తెప్పతగలేసినట్టు, కాపులఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయిన జగన్, వారిని నట్టేటముంచాడు. కాపుల ద్రోహిగా మిగిలిన జగన్ మెప్పుకోసం సొంతకులాన్ని అపహాస్యం చేస్తూ, కించపరుస్తూ మాట్లాడవద్దని అంబటి రాంబాబు, కొట్టు సత్యనారాయణ, బొత్స సత్యనారాయణ, దాదిశెట్టి రాజా, మాజీమంత్రి పేర్నినాని ఇతర నేత లకు హితవుపలుకుతున్నాను. మీకు, మీ నాయకుడు జగన్‌కి కాపులకు మేలు. మంచిచేయడం ఎలాగూచేతకాదు. కనీసం కాపులకు మంచిచేసిన చంద్రబాబుని మాటలనడం అయినా మానుకోండి. 50లక్షల మంది కాపు మహిళలుంటే, కేవలం 2.50లక్షల మందికి కాపు నేస్తం పేరుతో అరకొర సాయంచేసి, వారిని ఉద్ధరించానంటే సరిపోతుందా? చంద్రబాబు తీసుకొచ్చిన కాపుకార్పొరేషన్‌ను ఎందుకు నిర్వర్యం చేశాడో జగన్ కాపులకు సమాధానం చెప్పాలి. చంద్రబాబు కాపులకు అమలు చేసిన 5శాతం రిజర్వేషన్లను తొలగించింది జగన్ కాదా? కాపుల సంక్షేమం కోసం చంద్రబాబు ఏర్పాటు చేసిన కాపుకార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసింది ఈ జగన్‌కాదా? కాపువర్గంలోని మహిళలకు ఏదోఇస్తున్నట్టు జగన్ చెబుతున్నాడు. రాష్ట్రంలో కోటిమంది కాపులుంటే, వారిలో 50లక్షలమంది మహిళలు ఉంటే, కేవలం 2.50లక్షల మందికి కాపునేస్తం కింద అరకొర సాయం చేసి, అదే పెద్దగొప్ప అయినట్టు డబ్బాలుకొడుతున్నారు. కేవలం 2.50 లక్షల మంది కాపుమహిళలకు ఆర్థికసా యం చేస్తే మిగిలిన 47లక్షలమంది ఏమైపో యారని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాం. చంద్రబాబు పాలన కాపులకు నిజంగా స్వర్ణయుగం. కాపు జాతికి తీరని ద్రోహంచేసిన కాపు ద్రోహి జగన్, అతనికి వంతపాడుతున్న వైసీపీ కాపువర్గం నేతలు, మంత్రులు భవి ష్యత్ లో సొంతవారిచేతిలోనే చావుదెబ్బలు తినడం ఖాయమని హెచ్చరిస్తున్నాం. 2004-09 మేనిఫెస్టోలో కాపుల్ని ఆదుకుంటాననిచెప్పి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మోసగించాడు. 2019లో ముఖ్యమంత్రి అయిన ఆయన కొడుకు కాపుల రిజర్వేషన్లు రద్దు చేసి, కాపుల్ని అణగదొక్కుతూ, కాపుజాతిపై పగ సాధిస్తున్నాడు. 2004-2009 మేనిఫెస్టోలో కాపుల్ని ఆదుకుంటానని చెప్పిన వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మోసగిం చాడు. 2019లో కొడుకు అధికారంలోకి వచ్చాక కాపుకార్పొరేషన్ తీసేశాడు. చంద్రబాబు కాపువర్గానికి అమలుచేసిన 5శాతం రిజర్వేషన్లు తొలగించాడు. కాపులకు టీడీపీ ప్రభుత్వం, చంద్రబాబు అమలు చేసిన విదేశీవిద్య, స్వయం ఉపాధి రుణాలు, ఇతరత్రా పథకాలు అన్నింటినీ జగన్ రద్దుచేసి, కాపుజాతిపై పగసాధిస్తున్నాడు. ఆనాడు చిరంజీవిపై వైసీపీ మూకలు తిరుపతిలో దాడికి తెగబడితే, జగన్ కనీసం మాటమాత్రంగా కూడా ఘటనను ఖండించలేదు. విశాఖపట్నంలో పవన్ కల్యాణ్ గారిపై వైసీపీగూండాలు దాడికియత్నిస్తే, దానిపై ప్రభుత్వం స్పందించలేదు. వైసీపీ పేటీఎం కుక్కలతో నోటికొచ్చినట్టు పవన్ కల్యాణ్ ని, కాపుల్ని తిట్టిస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కాపులకు చేసింది శూన్యమని చిన్నపిల్లాడిని అడిగినా చెబుతాడు. అందరికీ ఇచ్చే బియ్యాన్ని కూడా కాపులకు మాత్రమే ప్రత్యేకంగా ఇచ్చినట్టు ప్రచారం చేయడం నిజంగా జగన్ దౌర్భాగ్యమనేచెప్పాలి. కాపులకు తీరని అన్యాయంచేసిన జగన్‌కు ఆ సామాజికవర్గంలోని కాపునేతలు, మంత్రులు భజనచేయడం నిజంగా చాలాచాలా బాధాకరం. అధికారంలోకి రావడానికి చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేసిన జగన్, అచ్చుతప్పులతో పుస్తకాలు వేయించి దుష్ప్రచారం చేయించిన జగన్, 4ఏళ్లలో ఏం నిరూపించాడు? సుప్రీంకోర్టు చెప్పినా, జగన్ సిట్‌లువేసినా టీడీపీ, ఆపార్టీనేతలు, తప్పుచేశారని నిరూపించ లేడు. జగన్ అధికారంలోకి రాకముందు, చంద్రబాబు



రూ.5లక్షలకోట్లు దోచేశాడని, ఎంపరర్ ఆఫ్ కరప్షన్ అని తప్పుడురాతలతో పుస్తకాలు ముద్రించి, పిచ్చికూతలుకూసి, విషప్రచారంచేసి, ఎలాగోలా ప్రజల్ని నమ్మించి ముఖ్యమంత్రి అయ్యాడు. అధికారంలోకి వచ్చి 4ఏళ్లు అయ్యాక కూడా చంద్రబాబుపై గతంలో చేసిన ఆరోపణలకుసమాధానం చెప్పకుండా, నిజానిజాలు నిగ్గుతేల్చకుండా జగన్ ఏంపీకాడని ప్రశ్నిస్తున్నా. ముఖ్యమంత్రి హెూ దాలో తనపార్టీవారితో జగన్ జరిపిన తొలిసమావేశంలో చంద్రబాబు, ఆయనప్రభుత్వం చేసిన అవినీతిని బయటపెట్టాలని, అలాచేసేవారిని సన్మానిస్తాననిచెప్పాడు. అన్ని ప్రగల్భాలు పలి కిన జగన్ ఈ నాలుగేళ్లలో టీడీపీప్రభుత్వం ఏపథకంలో అయినా, ఏకాంట్రాక్ట్‌లో అయినా, ఏ టీడీపీ నాయకుడు అయినా రూపాయి అవినీతి చేసినట్టు నిరూపించగలిగాడా? నిజంగా టీడీ పీప్రభుత్వం తప్పుచేసిఉంటే, ముఖ్యమంత్రి చేస్తానన్న సన్మానాల కోసమైనా ఆధారాలు బయటపెట్టేవారు. ఎక్కడా తప్పు జరగలేదు. టీడీపీ ప్రభుత్వం గానీ, ఆపార్టీనేతలు గానీ ఆవ గింజంత అయినా తప్పుచేయలేదు కాబట్టే, జగన్, అతని ప్రభుత్వం నిరూపించలేకపోయింది. జగన్ సిట్ వేసినా, మరోటి వేసినా, టీడీపీని ఏంచేయలేడు. కేవలం ఎన్నికల్లో లబ్ధికోసమే జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టీడీపీపై, చంద్రబాబుపై దుష్ప్రచారం చేశాడు. ఆనాడు జగన్ చెప్పినవన్నీ అబద్ధాలని ప్రజలకు కూడా అర్థమైంది. సుప్రీంకోర్టు చెప్పినా, జగన్ సిట్‌లు వేసినా, మరోకమిటీ వేసినా టిడిపికి, ఆపార్టీనేతలకు వచ్చిన ఇబ్బందే మీ లేదు. హైకోర్టు స్టేను సుప్రీంకోర్టులో వెకేట్ చేస్తే, దానికి అనుగుణంగా జగన్‌ని ముందుకెళ్లమనండి. ఏమవుతుందని బొండా ఉమా ప్రశ్నించారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"కొంత మంది మంత్రులు తమ పదవుల కోసం, తమ పనుల కోసం కాపు కులాన్ని జగన్మోహన్‌రెడ్డి దగ్గర తాకట్టు పెట్టారు. కాపుల మేలు కోసం జగన్ ఏం చేశారో చెప్పగలరా?. చంద్రబాబు కాపులకు ఏమి చేయలేదని మాట్లాడటం దుర్మార్గం. - బోండా ఉమామహేశ్వరరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు

## వర్షానికి, అకాల వర్షానికి తేడా తెలియని.. వ్యవసాయ మంత్రి కాకాణి



వర్షానికి, ఆకాల వర్షానికి తేడా తెలియని స్థితిలో రాష్ట్ర వ్యవ సాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉన్నారని ఇలాంటి వ్యక్తికి పీహెచ్ డీ ఎలా వచ్చిందో తెలియడం లేదని ఇది జిల్లా ప్రజలు చేసుకున్న దురదృష్టమని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. స్థానిక మినీబైపాస్ లోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 20 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆకాలవ ర్షాలు కురుస్తున్నాయని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారణమన్నారు. రైతులను ఆదుకునేందుకు అధికారులను అప్రమత్తం చేయడం తోపాటు సమీక్షలు నిర్వహించాల్సిన భాధ్యత వ్యవసాయ మంత్రి కాకాణీకి లేదా అని ప్రశ్నించారు. ఇకనైనా నిద్రావస్థ నుంచి మేలుకొని ఆకాలవర్షంతో రైతులకు జరిగిన నష్టాన్ని అంచనావేసి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ రోజు వరకు వ్యవసాయశాఖ మంత్రి కాకాణికి గానీ, అధికారులకు గానీ దెబ్బతిన్న పంటలను పరిశీలించే తీరకలేకపోవడం దురదృష్టకరమన్నారు. ఇదేం అన్యాయమని ప్రశ్నిస్తే వర్షాలు కురవడం తెలుగుదేశంపార్టీ నాయకులకు ఇష్టంలేదని మంత్రి కాకాణి సెలవిచ్చారని ఎద్దేవా చేశారు. గత టిడిపి పాలనలో వ్యవసాయశాఖకు కేటాయించింది ఎంత. ఖర్చు చేసిందెంత. ప్రస్తుత వైసీపీ పాలనలో కేటాయింపులెంత ఖర్చులెంత చేశారో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు.

## 15కోట్లు విలువైన రంగురాళ్లు దోపిడి: అయ్యన్న



వైసిపి నాయకులు 15 కోట్ల రూపాయల విలువైన రంగురాళ్లను దోచుకో పోయినా అటవీ శాఖ అధికారులు కనీసం స్పందించలేదని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సీపట్నంలో ఆయన మాట్లాడుతూ రంగురాళ్ల తవ్వకాలమట్టిని ఈ నెల 21న 12 ట్రాక్టర్లల్లో పట్టుకుపోయారని ఆరోపించారు. ఈ మట్టిని ఎక్కడికి తరలించారో ఇంతవరకు అధికారులు తెలుసుకోలేదన్నారు. పక్కా ప్లాన్ ప్రకారమే రంగురాళ్ల క్వారీ వద్ద కాపలా ఉన్న అటవీశాఖ సిబ్బందిని అక్కడ నుంచి పంపించివేసి తవ్వకాలను జరిపారన్నారు. ఇందులో వైసిపి నాయకుల పెద్దల హస్తం ఉందన్నారు. దీనిపై విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## ఆదిరెడ్డి భవానిను పరామర్శించిన అనురాధ



టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానిని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పరామర్శించి ధైర్యం చెప్పారు . ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేశారనే కక్షతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ కుటుంబ సభ్యులను జైలులో పెట్టడం దుర్మార్గమన్నారు. బీసీలు టీడీపీకి అండగా ఉంటున్నారనే కక్షతోనే బీసీ నేతలను జైలులో పెడుతున్నారన్నారు. జగన్ బెదిరింపు చర్యలకు టీడీపీ నేతలు భయపడే పరిస్థితి లేదన్నారు. ఆదిరెడ్డి భవానీ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. వైసీపీ నేతలు నిర్వహిస్తున్న చిట్ కంపెనీలపై సీఐడీ అధికారులు కేసులు ఎందుకు పెట్టడం లేదని పంచుమర్తి అనురాధ ప్రశ్నించారు. కాకినాడ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి భూకబ్జాలపై ఏపీ సీఎం జగన్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

## విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు: దేవినేని






విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాల రాస్తారోకో పిలుపునిచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష, ట్రేడ్ యూనియన్ నాయకులను హౌస్ అరెస్టులు చేసారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో టీడిపి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరను హౌస్ అరెస్ట్ చేసారు. ఈ క్రమంలో తన ఇంటి ముందే పార్టీ శ్రేణులతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విశాఖ ఉక్కు మూడు లక్షల కోట్ల సంపద దాన్ని జగన్ అమ్మకానికి పెట్టారన్నారు. 32 మంది యువకులు పోలీస్ కాల్పుల్లో చనిపోయారు వారి బలిదాన ఫలితమే విశాఖ ఉక్కు అని గుర్తు చేశారు. 903 రోజులుగా కార్మికులు పోరాటం చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ ఉక్కు అమ్మకానికి సహకరిస్తున్నారని విమర్శించారు. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని పెద్దపెద్ద ప్రైవేటు కంపెనీలకు అమ్మేస్తే .. అ దందాలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాటాలు పెట్టుకుని సహకరిస్తున్నారని అన్నారు. హుద్ హుద్, కోవిడ్ ఎన్నో ఇబ్బందులను సైతం తట్టుకొని విశాఖ స్టీల్ గ్రామాలకు వస్తుందన్నారు. వాజ్ పేయి గారు ప్రధానిగా ఉండగా చంద్రబాబు నాయుడు సిఎంగా, ఎంపీగా ఉన్న ఎర్రం నాయుడు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ సహాయ సహకారాలు విశాఖ స్టీల్ ఫ్యాక్టరీకు ఇబ్బంది రాకుండా కాపాడారని ఆయన అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉండగా కూడా విశాఖ ఉక్కు సహకరించారన్నారు. నేడు విశాఖ స్టీల్‌కు కష్టమొస్తే జగన్మోహన్ రెడ్డి అమ్మకానికి సహకరించి కొనేవాళ్ళతో ఇంట్లో లంచ్, డిన్నర్ మీటింగులు పెట్టుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. వామపక్షాల, కార్మికుల ఇళ్ల చుట్టూ పోలీసులను పెట్టారు.

లక్షల కోట్ల ఆస్తులున్న విశాఖ ఉక్కును ఏ విధంగా తాకట్టు పెడతారు అమ్మకానికి పెడతారు ? అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రం వాళ్లు నేను విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ కడతాను పోలవరం ప్రాజెక్టు కడతాను అని మాట్లాడుతుంటే జగన్మోహన్ రెడ్డి మౌనం వెనక అర్థం ఏమిటో అని ప్రశ్నించారు. జగన్ సెప్టెంబర్ లో విశాఖ కాపురానికి వెళ్తానని మాట్లాడుతున్నారు నువ్వు రావద్దు రాజధాని లేని రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్వాగతం అని అక్కడ ఫ్లెక్సీలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతులను ఆదుకునే దిక్కులేదు తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనే దిక్కులేదు గతంలో తడిసి రంగు మారి మొలకెత్తిన ధాన్యాన్ని తెదేపా కొనుగోలు చేసింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి రైతు గళం పాదయాత్ర



అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గోపాలపురం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు బుధవారం రైతు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా చెరుకుమిల్లి నుంచి గోపాలపురం వరకు జోరువానలో ఆయన పాదయాత్ర సాగింది. అలాగే ధాన్యం బస్తాలు లోడ్ చేస్తున్న ముఠాతో కలిసి ఆయన ఎగుమతి చేశారు.

## నరసరావుపేట అభివృద్ధికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీయే



నరసరావుపేటలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధికి చిహ్నాలుగా ఉన్న భవనాల వద్ద బుధవారం ఫోటోలు దిగి వైసీపీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు సెల్ఫీ చాలెంజ్ విసిరారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో జరిగిన అభివృద్ధిలను వివరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకుందాం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రవేటీకరించేందుకు వ్యతిరేకిస్తూ వామపక్ష నేతలతో కలిసి టిడిపి మంగళగిరిలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు మాధవరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నట్లు గుర్తుచేశారు. లక్షల కోట్ల రూపాయలు విలువ చేసే ఫ్యాక్టరీని వేల కోట్ల రూపాయలకు కారు చౌకగా పెట్టుకోదారులకు అమ్మడానికి మోడీ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



బెంగళూరు నగరంలోని మొత్తం 28 నియోజకవర్గాల్లోని అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ బూత్‌లపై గట్టి నిఘా విధించాం. ఓటర్లను బెదరించేందుకు ప్రయత్నించే రౌడీ షీటర్‌ల పై ఉక్కు పాదం మోపుతాం. తోకాడిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. - తుషార్ గిరినాథ్

# అదానీ ఆడిటర్ రాజీనామా!

## హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికలో పేరు ప్రస్తావన




ఇతర కంపెనీల పనుల ఒత్తిళ్లే కారణమన్న కంపెనీ ప్రఖ్యాత పారిశ్రామికవేత్త అదానీ కంపెనీకి చెందిన ఆడిటర్ సంస్థ తన బాధ్యతల నుంచి వైదొలగింది. అహ్మదాబాద్ ఆధారిత చార్టర్డ్ అకౌంటెన్సీ సంస్థ అదానీ టోటల్ గ్యాస్ చట్టబద్ధమైన ఆడిటర్ పదవికి రాజీనామా చేసింది. గ్రూప్ ఫ్లాగ్‌షిప్ అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ టోటల్ గ్యాస్‌లో స్వతంత్ర ఆడిటర్‌గా షా ధంధారియా అండ్ కో నియామకాన్ని యుఎస్ షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక ప్రశ్నించింది. కేవలం నలుగురు భాగస్వాములు, 11 మంది ఉద్యోగులు మాత్రమే ఉండడం, చిన్న అద్దె అపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నందున ఇంత భారీ ఆదేశాన్ని నిర్వహించడానికి సంస్థకు అనుభవం లేదని నివేదిక వాదించింది. తగిన ఆడిట్ సాక్ష్యాలను పొందలేకపోవడం వల్ల రాజీనామా ఫలితం లేదని షా ధంధారియా మంగళవారం తన రాజీనామా లేఖలో తెలిపారు. 'మా రాజీనామాతో సంబంధం ఉన్న ఇతర పరిస్థితులు ఏవీ లేవు. వీటిని బోర్డు దృష్టికి తీసుకురావాలని మేము భావిస్తున్నా'మని ఆడిటింగ్ సంస్థ పేర్కొంది. నాల్గవ త్రైమాసికం (జనవరి-మార్చి) అలాగే మార్చి 31తో ముగిసిన పూర్తి సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను డైరెక్టర్లు ఆమోదించిన బోర్డు సమావేశం తర్వాత ఈ నిర్ణయం ప్రకటించారు. ఇతర అసైన్‌మెంట్లలో వృత్తిపరమైన ప్రాధాన్యం పెరగడం వల్ల వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు షా ధంధారియా చెప్పారు. 2022లో జరిగిన వార్షిక వాటాదారుల సమావేశంలో ఐదేళ్ల కాలానికి అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ రెండింటికీ చట్టబద్ధమైన ఆడిటర్‌గా షా ధంధారియా నియమితులయ్యారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో చార్టర్డ్ అకౌంటెన్సీ సంస్థ కూడా దిగిపోతుందా లేదా అనేది వెంటనే స్పష్టంగా తెలియలేదు. గ్రూప్ ఫ్లాగ్‌షిప్ డైరెక్టర్ల బోర్డు దాని ఆర్థిక ఫలితాలను పరిశీలించడానికి గురువారం (మే 4) సమావేశం కానుంది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రిపోర్టులో ట్రైకూన్ గౌతమ్ అదానీ, అతని సహచరులు స్టాక్ ధరలను తారుమారు చేశారని, విదేశీ పన్ను స్వర్గధామాల్లో ఉన్న అపారదర్శక సంస్థల ద్వారా గ్రూప్ దేశీయ కంపెనీలకు నిధులను పంపుతున్నారని ఆరోపించారు.

జనవరి 24న వెలువడిన ఈ నివేదిక స్టాక్ మార్కెట్లలో భూకంపానికి కారణమైంది. ఒక దశలో అదానీ గ్రూప్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో దాదాపు 140 బిలియన్ డాలర్లు తుడిచిపెట్టుకుపోయింది. గత రెండేళ్లలో అదానీ సంస్థల మదింపులో అద్భుతమైన పెరుగుదల ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సన్నిహితుడిగా విశ్వసించే గౌతమ్ అదానీని ప్రపంచ సంపద స్వీప్‌స్టేక్‌ల్లో అగ్రస్థానానికి నడిపించింది.

## గ్యాంగ్‌స్టర్ హత్య కేసు
## ఢిల్లీ-ఎన్‌సీఆర్‌ల్లో పోలీసుల దాడులు

గ్యాంగ్‌స్టర్ కపిల్ సాంగ్వాన్ అలియాస్ నందు సహచరుల కోసం ఢిల్లీ పోలీసులు బుధవారం ఉదయం ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతంలోని 20కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించడం ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. 20 లక్షల రూపాయల నగదు, పెద్దయెత్తున మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ద్వారకాలోని బిందాపూర్‌లో ఢిల్లీ బీజేపీ కిసాన్ మోర్చా నాయకుడు సురేంద్ర మతియాలా హత్యకు సంబంధించి ఇద్దరు యువకులు సహా ఆరుగురిని అరెస్టు చేసిన కొద్దిరోజుల తర్వాత ఈ చర్య జరిగింది. చండీగఢ్‌లో అరెస్టయిన ఇద్దరు షూటర్లలో ఒకరికి కపిల్ సాంగ్వాన్ గ్యాంగ్‌తో సంబంధం ఉంది. ఢిల్లీ, హర్యానాలోని 23 ప్రాంతాల్లో దాడులు, సోదాలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ద్వారక) ఎం హర్ష వర్ధన్ తెలిపారు. హర్యానాలో ఝజ్జర్, సోనిపట్, బహాదుర్‌గఢ్, మహేంద్రగఢ్‌ల్లో గ్యాంగ్‌స్టర్, అతని సహచరుల రహస్య స్థావరాలపై పోలీసులు దాడి చేసినట్లు మరొక అధికారి తెలిపారు. 20 లక్షల నగదు, డ్రగ్స్, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని, కొందరిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. దేశ రాజధాని వెలుపల చేసిన రికవరీ గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. వారు హర్యానాలోని వారి సహచరులతో కూడా సమన్వయం చేస్తున్నారు. రికవరీ చేసిన రాష్ట్రంలోని పోలీసు స్టేషన్లలో తగిన కేసులు నమోదు చేయనున్నారు. సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని వారు తెలిపారు. ఏప్రిల్ 14న బిందాపూర్ ప్రాంతంలోని అతని కార్యాలయంలో జరిగిన మాటియాలా హత్య ఆ ప్రాంతంలో తన ఉనికిని చాటుకోవడానికి, అతని క్షీణిస్తున్న బృందాన్ని పునరుద్ధరించడానికి, విదేశాల్లో ఉన్నట్లు అనుమానిస్తున్న సాంగ్వాన్ చేసిన చర్యగా కనిపిస్తోందని పోలీసులు ముందుగా తెలిపారు.

# ఉష వ్యాఖ్యలతో రెజ్లర్ల అసంతృప్తి

భారత రెజ్లింగ్ ఫెడరేషన్ (డబ్ల్యుఎఫ్ఐ) చీఫ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలుపుతున్న రెజ్లర్లను కలిసేందుకు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు పీటీ ఉష బుధవారం జంతర్ మంతర్‌ను సందర్శించారు. లైంగిక వేధింపుల ఆరోపణలతో డబ్ల్యుఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై రెజ్లర్లు నిరసనకు దిగారు. ఏప్రిల్ 27న వారిని కలిసిన మళ్లీ ఆమె రావడం ఇది రెండోసారి. ఏప్రిల్ 27న నిరసనకారులను కలిసిన తర్వాత, డబ్ల్యుఎఫ్ఐ చీఫ్‌కి వ్యతిరేకంగా వీధుల్లోకి వెళ్లే ముందు వారు ఐఓఏను సంప్రదించి ఉండాల్సిందని ఉష అన్నారు. భారత ఒలింపిక్ సంఘం లైంగిక వేధింపుల కోసం కమిటీని కలిగి ఉందని, బదులుగా వీధుల్లోకి వెళుతున్న వారు (రెజ్లర్లు) ఇంతకు ముందే తమ వద్దకు రావచ్చు కానీ వారు ఐఓఏకి రాలేదని, ఇది రెజ్లర్లకు కొంత క్రమశిక్షణ కూడా ఉండాలని ఆమె వ్యాఖ్యానించారు. అయితే, నిరసనకారులు ఆమె వ్యాఖ్యలతో నిరాశకు గురయ్యారు. మహిళా అథ్లెట్ అయినా ఆమె (పిటీ ఉష) ఇతర మహిళా అథ్లెట్ల మాట వినడం లేదని వారు నిరసిస్తున్నారు. తాము చిన్నప్పటి నుంచి ఆమెను అనుసరించామని, ప్రేరణ పొందామని వారంటున్నారు. అయితే ప్రస్తుతం తమ ప్రవర్తనలో క్రమశిక్షణ రాహిత్యం ఎక్కడ ఉందని, తాము ప్రశాంతంగా నిరసనకు కూర్చున్నామని సాక్షి మాలిక్ అన్నారు. క్రీడల మంత్రి కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా విషయాన్ని దాచడానికి ప్రయత్నించారని రెజ్లర్ వినేష్ ఫోగట్ వ్యాఖ్యానించారు. వినేష్ ఫోగట్ ఉష వ్యాఖ్యలను అనుచితమైనవిగా పేర్కొన్నారు. తాము రాజ్యాంగ వ్యతిరేక నిరసనకు దిగలేదని, తాము వీధుల్లో ప్రశాంతంగా కూర్చున్నా తమ మాట ఎవరూ వినడం లేదని ఆయన అన్నారు.

## పత్రికా స్వేచ్ఛలో దిగజారిన భారత్
## మనకంటే మెరుగ్గా పాక్



ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారతదేశం జారిపోయింది. 180 దేశాల్లో 161వ స్థానంలో ఉంది దీనితో పోలిస్తే ఈ ఏడాది పాకిస్తాన్ ఏడు ర్యాంకులు ఎగబాకి 150కి చేరుకుంది. గ్లోబల్ మీడియా వాచ్‌డాగ్ రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం,బారత్‌కు ఈ ర్యాంకు వచ్చింది. పోల్చి చూస్తే మీడియా స్వేచ్ఛ విషయానికి వస్తే పాకిస్తాన్ మెరుగ్గా ఉంది. 2022లో భారతదేశం 150వ స్థానంలో నిలిచింది. శ్రీలంక కూడా ఇండెక్స్‌లో గణనీయమైన మెరుగుదలను సాధించింది. 2022లో 146వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 135వ ర్యాంక్‌ను సాధించింది.

## కుప్వారా ఎన్‌కౌంటర్
## ఇద్దరు ఉగ్రవాదులు కాల్చివేత



ఉత్తర కశ్మీర్ కుప్వారా జిల్లాలోని మచిల్ ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు జమ్మూకశ్మీర్ పోలీసులు బుధవారం తెలిపారు. కశ్మీర్ పోలీస్ జోన్ ఒక ట్వీట్‌లో సైన్యం, పోలీసులు విధుల్లో ఉన్నారు. కుప్వారా మచిల్ ప్రాంతంలో ఉగ్రవాదులు సంచరిస్తున్నారనే సమాచారంతో పోలీసులు, భద్రతాదళాలు అక్కడకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. భద్రతా దళాలపై టెర్రరిస్టులు కాల్పులు ప్రారంభించడంతో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. దాంతో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మరిన్ని వివరాలు తెలియవలసి ఉన్నది.

## శాంతి, అభివృద్ధికి కాంగ్రెస్
## బద్ధశత్రువు:మోదీ

కర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ఎదురుదాడి చేశారు. ఆ పార్టీ రాజకీయాలన్నీ విభజించు, పాలించు విధానంపై ఆధారపడి ఉన్నాయని, భారతదేశం ప్రజాస్వామ్యం, అభివృద్ధి చెందుతున్నప్పుడు దేశాన్ని పరువు తీస్తూ ప్రపంచమంతటా తిరుగుతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్‌ను శాంతి, అభివృద్ధికి శత్రువుగా ఆయన అభివర్ణించారు. భారత రక్షణ దళాలను అవమానించారని, దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. శాంతి, అభివృద్ధికి శత్రువైతే పెట్టుబడిదారులు పారిపోతారని, కాంగ్రెస్ "ఆకాస్" (బాస్) టెర్రర్‌ను రక్షిస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. బీజేపీకి కంచుకోటగా ఉన్న కోస్తా కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లాలో ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, కాంగ్రెస్ గుర్తింపు కేవలం బుజ్జగింపు రాజకీయాలేనని అన్నారు. అలాంటి కాంగ్రెస్‌ను అధికారంలోకి వచ్చేలా మీరు (ప్రజలు) అనుమతిస్తారా, కర్ణాటకను నాశనం చేయడానికి ఓటేస్తారా అని ఆయన ప్రశ్నించారు.

చైతన్యరథం



"కృత్రిమ మేధ(ఏఐ) ప్రమాదకరమే. ప్రస్తుతానికి కృత్రిమ మేధతో పోలిస్తే.. మానవ మేధస్సే అగ్రస్థానంలో ఉంది. భవిష్యత్‌లో చాట్‌బోట్స్ మానవ మేధను అధిగమిస్తాయి. అప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి".
- ఏఐ పితామహుడు జాఫ్రీ హింటన్

https://www.telugudesam.org/

# రాకెట్లతో తీవ్రవాద గ్రూపుల దాడి

**87 రోజులుగా నిరాహార దీక్షచేస్తున్న వ్యక్తి మృతి**

**ఇజ్రాయెల్, పాలస్తీనా పోరు జోరందకునే అవకాశం**

ఇజ్రాయెల్ కస్టడీలో ఉన్న పాలస్తీనా నిరాహారదీక్షకుడు ఖాదర్ అద్నాన్ మరణించిన తరువాత తీవ్రవాద గ్రూపులు రాకెట్ బారేజీలు పేల్చడంతో ప్రతిస్పందనగా మంగళవారం గాజా స్ట్రిప్ మీదుగా ఇజ్రాయెల్ జెట్లు దూసుకొచ్చాయి. ఇజ్రాయెల్ జెట్లు గాజాను ఢీకొన్నందున పోరాటం తీవ్రమవుతుందని భావిస్తున్నారు. ఇజ్రాయెల్ కస్టడీలో ఉన్న పాలస్తీనా నిరాహారదీక్షకు ప్రతిస్పందనగా ఇజ్రాయెల్ వైపు సాయుధ సమూహాలు రాకెట్ బారేజీలు పేల్చడంతో పాటు జెట్లతో మంగళవారం దాడులకు దిగడంతో గాజా ప్రాంతంలో లక్ష్యాలను ఛేదించాయి.ఇజ్రాయెల్ మిలిటరీ ఆయుధాల తయారీ సైట్లు, దిగ్బంధించిన తీరప్రాంత ఎన్‌క్లేవ్‌ను నియంత్రించే ఇస్లామిస్ట్ గ్రూప్ అయిన హమాస్ శిక్షణ శిబిరాలను లక్ష్యంగా చేసుకుని జెట్లు దాడులు చేయడంతో రాత్రిపూట పొగలు ముసురుకున్నాయి. అదే సమయంలో గాజాకు ఉత్తరాన 14 కిమీ (9 మైళ్ళు)



దూరంలో ఉన్న అష్కెలోన్ సహా దక్షిణ ఇజ్రాయెల్ పట్టణాల్లో సైరన్లు మోగించాయి. ఖాదర్ అద్నాన్ మరణానికి ప్రతిస్పందనగా ఆ ప్రాంతంలోని మిలిటెంట్ వర్గాలు రాకెట్లు కాల్చడం కొనసాగిందాయని హమాస్ రేడియో నివేదించింది. పాలస్తీనా గ్రూపు ఇస్లామిక్ జిహాద్ దాని రాజకీయ నాయకుల్లో ఒకరని పేర్కొంది. ఇజ్రాయెల్, గాజా మధ్య చివరిగా సరిహద్దులో కాల్పులు జరిగిన నెల తర్వాత ఇజ్రాయెల్ జైలులో 87 రోజుల నిరాహార దీక్ష చేపట్టి మంగళవారం తెల్లవారుజామున అద్నాన్ మరణించిన తర్వాత ఈ పోరాటం జరిగింది. విచారణ కోసం ఎదురుచూస్తున్న అద్నాన్ తన సెల్‌లో అపస్మారక స్థితిలో ఉన్నట్లు కనుగొని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ అతని ప్రాణాలు కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని అధికారులు ప్రకటించారు. 30 సంవత్సరాలకు పైగా ఇజ్రాయెల్ కస్టడీలో మరణించిన మొదటి పాలస్తీనా నిరాహారదీక్షకుడితను.


గాజా, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో వందలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి, అద్నాన్ మరణానికి సంతాపం తెలిపారు, దీనిని పాలస్తీనా నాయకులు హత్యగా అభివర్ణించారు. గాజా, హమాస్, ఇస్లామిక్ జిహాద్ సహా సాయుధ పాలస్తీనా వర్గాల సమూహం పగటిపూట ఇజ్రాయెల్ వైపు వరుస రాకెట్ బారేజీలను పేల్చింది. గాజా నుంచి కనీసం 30 రాకెట్లు ప్రయోగించినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. వెస్ట్ బ్యాంక్ నగరంలోని హెబ్రోన్‌లో దుకాణాలు మూసివేశారు. కొంతమంది నిరసనకారులు ఇజ్రాయెల్ సైనికులపైకి టైర్లకు నిప్పంటించి విసిరారు రాళ్ళు విసిరారు, టియర్ గ్యాస్, రబ్బరు బుల్లెట్లను ప్రయోగించారు. ఎలాంటి గాయాలు అయినట్లు సమాచారం లేదు.

## ఖలిస్తాన్ వాదుల పిలుపునకు స్పందన నిల్!



కొద్దికాలంగా పలుదేశాల్లో వినిపిస్తున్న ఖలిస్తాన్ వేర్పాటువాదుల గళాలు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయనిపిస్తోంది. గత నెల 29వ తేదీ శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారాలపై బ్రిటన్‌లోని లండన్‌లో గల భారత హైకమిషనర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శనకు ఖలిస్తాన్ వేర్పాటువాదులు పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శనలకు పెద్దసంఖ్యలో ఖలిస్తాన్‌వాదులు హాజరవుతారేమోనని ముందు జాగ్రత్త చర్యగా పెద్దయెత్తున పోలీసులు మోహరించారు. అయితే, విచిత్రంగా ఖలిస్తాన్‌వాదుల పిలుపునకు నామమాత్రంగా కూడా స్పందన లేకపోవడం వేర్పాటువాద గళాలతో బ్రిటన్‌లోని సిక్కులు గొంతుకలిపేందుకు ఆసక్తి చూపడం లేదని అర్థమవుతోంది. నిరసన గురించి తమకు తెలుసునని, అధికారులను కూడా హైకమిషనర్ కార్యాలయం వద్దకు పంపారని, స్టాండ్‌బైలో ఉన్న పోలీసు వాహనాలు సహా కమిషన్ వద్ద నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిందామని పోలీసులు తెలిపారు. కానీ రోజంతా నిరసనకారుల జాడ లేదని వారు చెప్పారు. కాగా, అదే రోజు సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో జరిగిన డయాస్పోరా మీట్, గ్రీట్‌లో సిక్కు సమాజానికి చెందిన ప్రముఖుడు సిక్కు సమాజం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ చేస కృషిని అభినందించారు. ఇటీవల లండన్‌లోని భారత హైకమిషనరేట్ ఎదుట సిక్కు ఉగ్రవాదులు సృష్టించిన బీభత్స వాతావరణాన్ని ఢిల్లీలోని యు.కె. కమిషనరేట్ ఎదుట సిక్కులు నిరసన తెలిపారు

## వచ్చేవారం బైడెన్, హారిస్ నిధుల సమీకరణ



యుఎస్ అధ్యక్షుడు జో బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ వచ్చేవారం ఎన్నికల నిధుల కోసం కార్యక్రమాన్ని సిద్ధంచేసుకున్నారు. 2024లో ఎన్నికల ప్రచారానికి వారిద్దరూ నిధుల సమీకరణకు ప్రణాళికను సిద్ధంచేసుకున్నారని తెలిసింది. బైడెన్ కోసం ప్లాన్ చేస్తున్న కొన్ని ఈవెంట్లలో రిసెప్షన్, డిన్నర్ వచ్చే 10న న్యూయార్క్‌లో జరగవచ్చని ఆయనకు సన్నిహితులు తెలిపారు. అధ్యక్షుడి షెడ్యూలు ఖరారుకానందువల్ల ఈవెంట్ల చివరి తేదీలు మారవచ్చు. ఎందుకంటే వాషింగ్టన్‌లో రుణ పరిమితి సంక్షోభం. రెండు వారాల్లో ఆసియా-పసిఫిక్ ప్రాంతానికి దౌత్య పర్యటన ఉంటుంది. అయితే, వచ్చే ఎన్నికల కోసం బైడెన్, ఆయన డెప్యూటీ ఎన్నికల బిడ్‌ను ప్రారంభించారు. అదే సమయంలో మే 12న జార్జియాలో కీలకమైన స్వింగ్ స్టేట్‌లో ప్రచారం కోసం తన మొదటి నిధుల సేకరణ కార్యక్రమాన్ని హారిస్ చేపట్టబోతున్నారు. ఈవెట్ కోసం ఆమె ఇప్పటికే అట్లాంటాలో షెడ్యూల్ చేయబడింది. తిరిగి ఎన్నిక కోసం తన బిడ్‌ను ప్రకటించినప్పటి నుంచి బైడెన్ తన అధ్యక్ష బాధ్యతలపై ఎక్కువగా దృష్టి సారించినప్పటికీ ఆయన ప్రచార ఆపరేషన్ ప్రారంభం కావలసి ఉంది.

## వేలాది మంది సూడానీయుల పలాయనం

సూడాన్ యుద్ధం 100,000 మంది ప్రజలను దేశం నుంచి పలాయనం చిత్తగించేలా చేసింది. జనరల్స్ పోరు మూడోవారంలోకి అడుగిడడంతో మానవతా సంక్షోభాన్ని సృష్టిస్తోందని ఐక్యరాజ్య సమితి అధికారులు మంగళవారం చెప్పారు. కాల్పుల విరమణ ఒప్పందం ఉన్నప్పటికీ రాజధాని అంతటా కాల్పులు, పేలుళ్లు ప్రతిధ్వనిస్తున్నాయి. సుడాన్ పొరుగువారు శరణార్థుల పట్ల కఠినంగా వ్యవహరించడంతో మూడింట రెండు వంతుల మంది ప్రజల ఆకలిదప్పుల కారణంగా వివాదం విస్తృత విపత్తుగా మారే ప్రమాదం ఉంది. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్-ఫత్తా అల్-సిసి మాట్లాడుతూ, ప్రత్యర్థి సైనిక వర్గాల మధ్య సూడాన్‌లో సంభాషణకు కైరో మద్దతిస్తుందని, అయితే వారి ఇంటి విషయాల్లో జోక్యం చేసుకోకుండా జాగ్రత్త పడుతున్నామని అన్నారు. పోరాడుతున్న పక్షాలలో ఒకదానికి నాయకత్వం వహిస్తున్న సుడాన్ సైన్యాధ్యక్షుడు కైరోలో ఈజిప్టు అధికారులను కలుసుకున్నారు. ఐరాస సహాయ చీఫ్ మార్టిన్ గ్రిఫిత్స్ సూడాన్‌ను సందర్శించుకున్నారు. అయితే ఆయన కార్యక్రమం ఇంకా ఖరారు కాలేదు. ఇది కేవలం సూడాన్‌కే పరిమితమయ్యే సంక్షోభం కాదని, మొత్తం ప్రాంతీయ సంక్షోభమవుతుందని డబ్ల్యుఎఫ్‌పీ తూర్పు ఆఫ్రికా డైరెక్టర్ మైఖేల్ డన్‌ఫోర్డ్ అభిప్రాయపడ్డారు.

## 2,153 మంది ఖైదీలకు జుంటా క్షమాభిక్ష

రెండేళ్ల క్రితం అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుంచి ప్రజల్లో పెరుగుతున్న అసమ్మతిని తట్టుకోలేక వేలాదిమందిని జైళ్లలో పెట్టిన మయన్మార్ జుంటా ప్రభుత్వం ఎట్టకేలకు పెద్దసంఖ్యలో జైళ్లలో మగ్గుతున్న వారికి క్షమాభిక్ష ప్రసాదించింది. అసమ్మతిని అణిచివేసేందుకు విస్తృతంగా ఉపయోగించిన చట్టం ప్రకారం జైలులో ఉన్న 2,000 మందికి పైగా ఖైదీలను క్షమించినట్లు మయన్మార్ జుంటా బుధవారం ప్రకటించింది. 2021 ఫిబ్రవరి నుంచి దేశాన్ని గందరగోళంలోకి నెట్టినప్పటి నుంచి సైన్యం వేలాది మంది నిరసనకారులు, కార్యకర్తలను అరెస్టు చేసింది. బుద్ధుని జన్మదినాన్ని పురస్కరించుకుని కాసోనే పౌర్ణమి రోజున శిక్షాస్మృతి 505 (ఎ) కింద



శిక్ష అనుభవిస్తున్న 2,153 మంది ఖైదీలకు క్షమాపణలు మంజూరు చేసినట్లు జుంటా ఒక ప్రకటనలో తెలిపారు. చట్టం గరిష్టంగా మూడు సంవత్సరాల జైలు శిక్షను కలిగి ఉంటుంది. "ప్రజల ప్రశాంతమైన మనసు కోసం, మానవతా ప్రాతిపదికన" సైన్యం క్షమాపణలకు ఆదేశించింది. మళ్లీ నేరం చేసిన వారు అదనపు జరిమానాతో మిగిలిన శిక్షను అనుభవించాల్సి ఉంటుందని పేర్కొంది.

## బకింగ్‌హామ్ ప్యాలెస్ వద్ద వ్యక్తి అరెస్టు

అనుమానాస్పదంగా బకింగ్‌హామ్ ప్యాలెస్ తిరుగుతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. ప్యాలెస్‌లోకి షాట్‌గన్ కాట్రిడ్జ్‌లు ఒక వ్యక్తి విసరగా పోలీసులు పట్టుకున్నారు. అతని దగ్గర కత్తి లభించింది. అనుమానాస్పద షాట్‌గన్ కాట్రిడ్జ్‌లను ప్యాలెస్ మైదానంలోకి విసిరిన తర్వాత బకింగ్‌హామ్ ప్యాలెస్ వెలుపల ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# యువత



జీవితంలో విజయం సాధించాలంటే కఠోర శ్రమ, నిజాయితీ ఒక్కటే సరిపోదు. దీర్ఘకాలిక విజేత అవ్వాలంటే మాట్లాడే నైపుణ్యాలు కూడా ఎంతో అవసరం. అందరితో కలిసేలా ఉండడం కూడా ఓ నైపుణ్యమే అని మరవొద్దు.



హెల్ప్ డెస్క్

## మీరు పొట్టిగా కనిపిస్తారా..? అయితే ఇలా చేయండి..!

పొడవు తక్కువగా ఉన్నవారు ఎత్తుగా కనిపించాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఒకే రంగులో ఎంచుకునేటప్పుడు ఎంబ్రాయిడరీ, లేదా ఏదైనా స్పెషాలిటీ ఉన్న బ్లౌజ్ ఉంచుకుంటే మంచిది. కొంగును ప్లేట్స్ పెట్టకుండా పైటను సింగిల్‌గా పిన్ చేస్తే కొంచెం పొడుగ్గా కనిపిస్తారు. ఎంబ్రాయిడరీతో ప్లెయిన్ ముదురు రంగులు బావుంటాయి. అదే రంగులో బ్లౌజ్, చేతులు పొడుగ్గా ఉంటే ఆకర్షణీయంగా ఉండడమే కాకుండా పొడుగ్గా కనిపిస్తారు. అయితే ఎంచుకున్న చీరలు పెద్ద అంచులతో కాకుండా చిన్నగా ఉండేలా చూసుకోండి. అయితే స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించినా మంచిదే. లేకపోయినా ఫుల్ హ్యాండ్స్ బ్లౌజ్ వేసుకోవచ్చు. పైట పొడుగ్గా వేసుకోవాలి. అలాగే కుచ్చిళ్లను నేలకు తగిలేలా పెట్టుకోవాలి.

## ఫ్యాషన్ విత్ పింక్ ఫ్యాబ్రిక్స్


కొత్త ఏడాది కొత్తగా కనిపించాలనుకునే వారికి లేత గులాబీ రంగు షిఫాన్ ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేసిన ఫ్రాక్ ఇది. బాడీ పార్ట్‌లో రంగుదారాలు, పూసలతో అల్లిన పూలు, సీతాకోకచిలుకలు మగ్గం వర్క్ చేశారు. ఓపెన్ షోల్డర్స్‌ను నెక్ లైన్‌తో జతచేసి డోరీ పైపింగ్ చేశారు. గతేర్స్‌తో నెక్‌లైన్, షోల్డర్స్ హైలైట్ చేశారు. బాటమ్‌కు ఫ్రిల్స్ ఇచ్చి వైర్ పీకో చేయడంతో బౌన్సీ లుక్ వచ్చింది. ఫ్లీట్స్ ట్రెండీగా ఉన్నాయి. ఇది కాకుండా గోధుమ రంగు షిఫాన్ ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేసిన ఫ్రాక్ ఇది. డబుల్ షేడ్ కోసం ముదురు రంగు డై చేశారు. బాడీ పార్ట్ హైలైట్ అయ్యేలా మగ్గం వర్క్‌లో ముత్యాలు పొదిగి.. అందమైన పక్షుల జంటను కూర్చారు. వీ నెక్, ఫుల్‌కట్ ట్రాన్స్‌పరెంట్ హ్యాండ్స్ ఇవ్వడం బావుంది. బాటమ్‌లో రెండు లేయర్లలో ఫ్రిల్స్, గతేర్స్‌తోపాటు వైర్ పీకో చేయడంతో వేవ్‌లుక్ వచ్చింది. చేతులకు సైతం ఫ్రిల్స్‌తో పట్టీలు ఇవ్వడంతో ట్రెండీ స్టైలిష్‌గా అనిపిస్తున్నది.



# చదువు

ఎయిమ్స్ కేంద్రాల్లో నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి అధికారిక
https://aiimsexams.ac.in/

## ఎయిమ్స్‌లో నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన



నర్సింగ్ విద్యను పూర్తిచేసుకున్నవారికి దేశంలోని ప్రముఖ ఆసుపత్రి కేంద్రాల్లో ఉద్యోగం చేసే అవకాశం వచ్చింది. ఎంపికైతే ఆకర్షణీయ వేతనం అందుకోవచ్చు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 3055 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) ప్రకటన వెలువరించింది. బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం కోర్సులు పూర్తిచేసుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. రాతపరీక్షలో చూపిన ప్రతిభతో నియామకాలు ఉంటాయి. విధుల్లో చేరినవారు మొదటి నెల నుంచే సుమారు రూ.80 వేల వేతనం అందుకోవచ్చు! పోస్టులను నర్సింగ్ ఆఫీసర్స్ రిక్రూట్‌మెంట్ కామన్ ఎలిజిబిలిటీ టెస్టు (ఎన్ఓఆర్‌సెట్)లో చూపిన ప్రతిభతో భర్తీ చేస్తారు. ఈ పరీక్షలో సాధించిన స్కోరు ఆరు నెలలు లేదా తర్వాత పరీక్ష వరకు చెల్లుతుంది. ఈ వ్యవధిలో ఎయిమ్స్‌ల్లో కొత్త ఖాళీలు ఏర్పడితే ఈ స్కోరు ఆధారంగానే అభ్యర్థులను ఎంపికచేస్తారు. ప్రస్తుతం ఉన్న ఖాళీలు నియామకాలు చేపట్టే సమయానికి పెరగడానికీ అవకాశం ఉంది. మొత్తం పోస్టుల్లో 80 శాతం మహిళలకు కేటాయించారు. మిగిలిన 20 శాతం పురుషులతో నింపుతారు. పరీక్షలో అర్హత సాధించినవారి సర్టిఫికెట్లు పరిశీలిస్తారు. అనంతరం మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం ఖాళీలకు అనుగుణంగా పోస్టులు కేటాయిస్తారు. ఇలా విధుల్లో చేరినవారిని కేంద్రప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తారు. వీరికి పే స్కేల్ లెవెల్ 7 ప్రకారం రూ.44,900 మూలవేతనం అందిస్తారు. దీనికి డీఏ, హెచ్ఆర్ఏ అదనంగా ఉంటాయి. అంటే మొదటి నెల నుంచే వీరు సుమారు రూ.80 వేల వేతనం అందుకోవచ్చు. దశలవారీ పదోన్నతులూ ఉంటాయి.

హెల్ప్ డెస్క్

## ఎయిమ్స్ కేంద్రాల్లో పోస్టుల ఖాళీల వివరాలు ఇవే..

బఠిండా 142, భోపాల్ 51, భువనేశ్వర్ 169, బీబీనగర్ 150, బిలాస్‌పూర్ 178, దియోఘర్ 100, గోరఖ్‌పూర్ 121, జోధ్‌పూర్ 300, కల్యాణి 24, మంగళగిరి 117, నాగ్‌పూర్ 87, రాయ్ బరేలీ 77, న్యూదిల్లీ 620, పట్నా 200, రాయ్‌పూర్ 150, రాజ్‌కోట్ 100, రిషికేష్ 289, జమ్మూ 180

అర్హత: బీఎస్సీ నర్సింగ్ / పోస్టు బేసిక్ బీఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎం తోపాటు కనీసం 50 పడకల ఆసుపత్రిలో రెండేళ్ల పని అనుభవం. వయసు: 30 ఏళ్లలోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లుబీ ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపులు వర్తిస్తాయి. ఆన్‌లైన్ దరఖాస్తులు: మే 5 సాయంత్రం 5 వరకు స్వీకరిస్తారు. దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీలకు రూ.3000, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ రూ.2400. దివ్యాంగులు ఫీజు చెల్లించనవసరం లేదు. ఆన్‌లైన్ పరీక్ష తేదీ: జూన్ 3

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా ఈ సినిమా లాంఛింగ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



2

విరూపాక్ష-2 ఉంటుందన్నారు చిత్ర దర్శకుడు కార్తీక్ దండు. ఈ చిత్ర ప్రభావం నుంచి ప్రేక్షకులు బయటకొచ్చే సమయానికి రెండో భాగాన్ని తీస్తానని స్పష్టం చేశారాయన.



## ఎన్టీఆర్ సినిమాలో సాయి పల్లవి

గ్లామర్‌కు ప్రాధాన్యత ఇవ్వకుండా కథలో కీలకమైన పాత్రల్లో నటిస్తూ నాయికగా తన ప్రత్యేకత చాటుకుంది సాయి పల్లవి. గతేడాది 'విరాటపర్వం', 'గార్గి' చిత్రాల్లో కనిపించిన సాయి పల్లవి..ఆ తర్వాత కొత్త చిత్రాలేవీ ప్రకటించలేదు. సినిమాల విషయంలో ఈ తార ఎంపికగా ఉండటమే ఇందుకు కారణమని చెప్పుకోవచ్చు. ఇక ప్రస్తుతం సాయి పల్లవి గురించి ఓ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. ఎన్టీఆర్ కొత్త సినిమాలో ఆమె ఓ ప్రధాన పాత్రను పోషిస్తున్నది అనేది ఆ వార్తల సారాంశం. ఈ చిత్రంలో ఇప్పటికే జాన్వీ కపూర్ నాయికగా ఎంపికైంది. మరో హీరోయిన్ క్యారెక్టర్ కోసం చిత్రబృందం సాయి పల్లవిని సంప్రదించిందట. ఈ చిత్రంలో సాయి పల్లవితో ఓ డ్యూయెట్ చిత్రీకరిస్తే ఆమె మాస్ స్టెప్పులు సినిమాకు ఆకర్షణ అవుతాయని ఆశించవచ్చు.



## విక్రమ్‌కు గాయాలు.. తంగలాన్ షూటింగ్‌లో ప్రమాదం

కోలీవుడ్ నటుడు చియాన్ విక్రమ్ గాయపడ్డాడు. ప్రస్తుతం ఆయన పా.రంజిత్ దర్శకత్వంలో తంగళాన్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో ఓ యాక్షన్ సీన్ రిహార్సల్స్‌లో భాగంగా విక్రమ్ గాయపడ్డట్లు తెలుస్తుంది. ఈ గాయం కారణంగా విక్రమ్ పక్కటెముక విరిగిపోయినట్లు తెలుస్తుంది. దాంతో కొన్ని రోజుల పాటు విక్రమ్ షూటింగ్‌లో పాల్గొనలేడని విక్రమ్ టీమ్ తెలిపింది. ఇక కొన్ని రోజులుగా పొన్నియన్ సెల్వన్-2 ప్రమోషన్‌లలో బిజీగా ఉన్న విక్రమ్ మంగళవారమే మళ్లీ షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. ఇక అంతలోనే విక్రమ్ గాయపడటంతో చిత్రబృందం టెన్షన్ పడుతుంది. పంతొమ్మిదవ శతాబ్దంలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, మేకింగ్ వీడియో సినిమాపై ఎక్కడలేని అంచనాలు నెలకొల్పాయి. ఈ సినిమాలో విక్రమ్ గెటప్ ఉత్కంఠ రేకెత్తిస్తుంది. ఈ సినిమా కోసం విక్రమ్ తన దేహాన్ని పూర్తిగా మార్చుకున్నాడు. స్టైలిష్‌కు బ్రాండ్‌లా కనిపించే విక్రమ్ డీ గ్లామరైజ్ పాత్రలో కనిపించనున్నాడు.

# క్రీడలు

TATA IPL

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## రెజ్లర్లను పరామర్శించిన పీటీ ఉష..

లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ ఫెడరేషన్ చైర్మన్ బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని టాప్ రెజ్లర్లు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత కొన్ని రోజులుగా రెజ్లర్లు చేపడుతున్న ధర్నా కొనసాగుతోంది. ఈ క్రమంలో న్యాయం కోసం ధర్నా చేస్తున్న రెజ్లర్లను భారతీయ ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష పరామర్శించారు. జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు ఆందోళన చేస్తున్న ప్రాంతానికి బుధవారం ఉదయం పీటీ ఉష వెళ్లారు. ఈ సందర్భంగా టాప్ రెజ్లర్లతో మాట్లాడి.. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| | |
|---|---|
| లఖ్‌నవూ X చెన్నై<br>లఖ్‌నవూ- మ.3.30 | హైదరాబాద్ X కోల్‌కతా<br>హైదరాబాద్- రా.7.30 |

# టీమిండియాలో జోష్..

## ఐపీఎల్‌లో దుమ్ము రేపుతున్న భారత పేసర్లు

ఐపీఎల్ 2023 ముగిశాక టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడనున్న సంగతి తెలిసిందే. జూన్ 7-11 తేదీల మధ్య లండన్‌లోని ది ఓవల్ మైదానంలో ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది. గత డబ్ల్యూటీసీ సైకిల్‌లోనూ ఫైనల్ చేరిన భారత్.. తుది మెట్టుపై న్యూజిలాండ్ చేతిలో ఓటమి పాలైంది. దీంతో ఈసారి ఎలాగైనా సరే గెలవాలనే పట్టుదలతో ఉంది. కానీ బుమ్రా గాయం నుంచి కోలుకోకపోవడం, శ్రేయస్ అయ్యర్ సర్జరీ కారణంగా దూరం కావడంతో వారిద్దరూ లేకుండానే జట్టును ప్రకటించారు. డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం ఎంపికైన కేఎల్ రాహుల్ గాయపడటం టీమిండియాకు కలవరానికి గురి చేస్తోంది. కానీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు ముందు భారత బౌలర్లు.. ముఖ్యంగా పేసర్లు సత్తా చాటుతుండటం టీమిండియాకు సానుకూలాంశం. డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం 17 మంది సభ్యులతో బీసీసీఐ జట్టును ప్రకటించింది. శార్దూల్ ఠాకూర్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్, ఉమేశ్ యాదవ్, జయదేవ్ ఉనద్కత్ రూపంలో ఐదుగురు పేసర్లను మెగా ఫైనల్ కోసం ఎంపిక చేశారు. ఈ ఐపీఎల్ సీజన్లో ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడి 17 వికెట్లు తీసిన మహ్మద్ షమీ పర్పుల్ క్యాప్ రేసులో ముందున్నాడు. మరో పేసర్ మహ్మద్ సిరాజ్ 9 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు పడగొట్టి సత్తా చాటుతున్నాడు. కోల్‌కతా తరఫున ఐపీఎల్‌లో ఆడుతున్న ఉమేశ్ యాదవ్ ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో గాయపడ్డాడు. మరోవైపు జయదేవ్ ఉనద్కత్ ఎడమ భుజం గాయం కారణంగా ఐపీఎల్ నుంచి



నిష్క్రమించాడు. ఒకవేళ వీరిద్దరిలో ఒకరు డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడలేకపోతే.. అర్షదీప్ సింగ్ లేదా ఇషాంత్ శర్మల్లో ఒకరికి ఛాన్స్ దక్కొచ్చు. వీరిద్దరూ ఐపీఎల్‌లో సత్తా చాటుతున్నారు. రెండేళ్ల విరామం తర్వాత ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇషాంత్ శర్మ.. ఢిల్లీ స్వల్ప లక్ష్యాలను కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. అర్షదీప్ ఇంకా టెస్టుల్లోకి అడుగుపెట్టలేదు. దీంతో సీనియర్ పేసర్ అయిన ఇషాంత్‌ను ఎంపిక చేసేందుకే బీసీసీఐ మొగ్గు చూపొచ్చు. ఇంగ్లాండ్ పిచ్‌లు పేస్‌కు అనుకూలిస్తాయి. కీలకమైన మ్యాచ్‌లో గెలవాలంటే బ్యాటర్లు రాణించడంతోపాటు పేసర్లు కూడా సత్తా చాటడం ఎంతో ముఖ్యం. ఐపీఎల్‌లో భారత పేసర్లు మంచి ప్రదర్శన చేస్తుండటం శుభ పరిణామం.